జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 205 | హైదరాబాద్, మే 17 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ ముళ్లు



హైదరాబాద్, మే 16, ప్రజాపాలన ప్రతినిధిటీఆర్ఎస్ నేతల మధ్య పంచాయతీ తారాస్థాయికి చేరింది. ప్రజాప్రతినిధులుగా ఉన్నా తమకు తగిన గుర్తింపు లభించడం లేదని మండిపడుతున్నారు. నియోజకవర్గాల్లో, గ్రేటర్ డివిజన్లలో జరిగే అధికారిక సమావేశాలకు సైతం ఆహ్వానించడం లేదని గుర్రుగా ఉన్నారు. దీంతో కొంతమంది నేతలు రాజీనామా యోచనలో ఉన్నట్లు సమాచారం. రోజురోజూకు నేతల మధ్య అంతరం పెరుగుతుండటంతో పార్టీ బలహీనపడుతోంది. ఈ విషయం గ్రేటర్ ఎన్నికల్లో సైతం స్పష్టం అయినప్పటికీ పార్టీ మాత్రం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి గడ్డుకాలం తప్పదని పార్టీనేతలే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారుఉద్యమపార్టీగా, తెలంగాణ సాధించిన పార్టీగా టీఆర్ఎస్ ప్రజల్లో గుర్తింపు పొందింది. రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేపట్టడంతో ఇతర పార్టీలకు చెందిన నేతలు సైతం గులాబీ గూటికీ చేరారు. దీంతో నేతల మధ్య వంచాయతీ మొదల్కెంది. నియోజకవర్గాలకే పరిమితం అవుతుందనుకున్న నేతల పోరుగా గ్రేటర్‌కు చేరింది. కొత్తపాత నేతల మధ్య సయోధ్య కుదరకపోవడంతో రాజీనామాలకు సైతం ఉద్యమకారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో అదే పరిస్థితి నెలకొంది. అంతేకాదు కొన్ని నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు పార్టీ సీనియర్ నేతలు సైతం రాబోయే ఎన్నికల్లో టికెట్ రేసులో ఉన్నారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యేలకే నియోజకవర్గంలో సర్వాధికారులు అప్పగించడంతో ఇతర పార్టీల నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు గతం నుంచి పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పలువురు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ సమావేశాలకు సైతం ఆహ్వానించడం లేదని సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా రాబోయే ఎన్నికల్లో టికెట్ కోసం టీఆర్ఎస్ సీనియర్ నేత బొంతు రాంమ్మోహన్ ఆ టికెట్ ఆశిస్తున్నాడు. ఇరువురి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతుండగా, గత నెలలో నిర్వహించిన ప్లీనరీ సందర్భంగా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దని పరోక్షంగా బొంతుపై సుభాష్ రెడ్డి సవిరీక్షా సమావేశంలో

(మిగతా 2లో..)

# భారత్ నేపాల్ మధ్య 6 ఎంఓయూలపై సంతకాలు



ఖాట్మండు, ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేపాల్ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య ఆరు అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్స్ రిలేషన్స్, లుంబిని బుద్ధిస్ట్ యూనివర్శిటీ, త్రిభువన్ విశ్వ విద్యాలయాలకు సంబంధించిన వివిధ ఒప్పందాలు జరిగాయి. మోదీ, నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా మధ్య సోమవారం జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఆరు ఎంఓయూలపై ఇరుదేశాలు సంతకాలు జరిగాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై ఇరువురు ప్రధానులు చర్చించారు. దీనికి ముందు, లుంబిని ఆలయంలోని మాయాదేవి ఆలయాన్ని షేర్ బహదూర్ దేవుబాతో కలిసి మోదీ సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. మహాబోధి చెట్టుకు నీళ్లుపోశారు. ఈ సందర్భంగా నేపాల్‌తో భారత్‌కు ఉన్న అనుబంధం హిమాలయాల పర్వతాల స్థాయికి చేరాలని అభిలషించారు. వేల సంవత్సరాలుగా నేపాల్‌తో భారత్ బంధం కొనసాగుతోందన్నారు. ఈ అనుబంధాన్ని శాస్త్ర, సాంకేతక, మౌలిక సదుపాయాలు, తదితర రంగాలకు విస్తరించాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్ల సమయంలో ఇరుదేశాల మధ్య బంధం చాలా కీలకమని అన్నారు. బుద్ధుడు అందరివాడని, రాముడికి నేపాల్‌తో బంధం ఉందని, నేపాల్ లేనిదే రాముడు అసంపూర్ణమని అన్నారు. ఇరుదేశాల సంబంధాలు హిమాలయన్ హైట్స్‌కు చేరాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# పొంగులేటికి రాజ్యసభ ఆఫర్..!

## మంత్రి కేటీఆర్ భేటీతో సందిగ్ధంలో శ్రీనివాస్‌రెడ్డి!



హైదరాబాద్, మే 16, ప్రజాపాలన ప్రతినిది : ఖమ్మం మాజీ ఎంపీ, టీఆర్ఎస్ సీనియర్ లీడర్? పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చాలా కాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. అయితే జిల్లాలో నెలకొన్న పరిస్థితుల్లోనే ఆయన స్తబ్ధుగా ఉన్నట్టు చాలా కాలంగా వార్తలు వస్తున్నాయి. కాగా, ఇవ్వాల మంత్రి, పార్టీ వర్కింగ్? ప్రెసిడెంట్? అయిన కేటీఆర్? ఆయనను పిలిచి బిగ్? ఆఫర్? ఇచ్చినట్టు తెలుస్తోంది. రాజ్యసభకు వెళ్లాల్సిందిగా కేటీఆర్‌తో జరిగిన భేటీలో చెప్పినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ఈ విషయమై శ్రీనివాస్‌రెడ్డి ఇంకా ఏం తేల్చుకోలేదని సమాచారం. కాగా, బండ ప్రకాశ్? రాజ్యసభకు రాజీనామా చేయగా.. ఆ ప్లేస్? ఖాళీగా ఉంది.. దీంతో ఆ స్థానంలో పొంగులేటికి చాన్స్? ఇస్తున్నట్టు ఇంకొంత మంది చెబుతున్నారు. దీంతో మూడేళ్ల పదవీ కాలం మాత్రమే దక్కే అవకాశం ఉంటుంది. అందుకని మూడేళ్ల పదవినా? లేక ఎన్నికల్లో పోటీకి దిగడమా అనే మీమాంసలో శ్రీనివాస్?రెడ్డి ఉన్నట్టు తెలుస్తోంది.కాగా, వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా తాను పోటీ చేస్తానని గతంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన అనుయాయులతో చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. పార్టీ అధిష్ఠానం తనకు న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందని చెబుతూనే.. ఒకవేళ తనకు టిక్కెట్ ఇవ్వకపోతే ఎంపీ లేదా ఎమ్మెల్యేగా జిల్లాలోని ఏదోక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన విషయాన్ని ఇప్పుడు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.'ప్రస్తుతం గులాబీ తోటలోనే ప్రయాణం చేస్తున్నా.. ముళ్లు గుచ్చుకుంటున్నా బాధ అనిపించడం లేదు.. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల తీర్పు కోరతా' అని శ్రీనివాసరెడ్డి ఆ మధ్య అన్న విషయాన్ని ప్రస్తుతం పార్టీ లీడర్లు తెరమీదికి తెస్తున్నారు. అంతేకాకుండా ఢిల్లీలోని కాంగ్రెస్, బీజేపీ అధినాయకత్వాలు తనతో తరుచూ సంప్రదింపులు జరుపుతున్నాయని కూడా ఆ మధ్య శ్రీనివాసరెడ్డి బాహాటంగానే పేర్కొన్నారు.



# ఈ 8 ఏళ్లలో మోదీ సర్కారు సాధించిందేమిటి..?: కేటీఆర్

హైదరాబాద్, మే 16, ప్రజాపాలన ప్రతినిదిఅచ్చే దిన్ అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు నేటితో 8 ఏళు పూర్తి అయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మంత్రి కేటీఆర్ వ్యంగ్యంగా విమర్శలు చేశారు. మోదీ అచ్చే దిన్‌కు 8 ఏళ్లు నిండాయన్న కేటీఆర్.. ఈ 8 ఏళ్లలో మోదీ సర్కారు సాధించిందేమిటి అన్న వాటిని ప్రస్తావిస్తూ ట్వీట్ సంధించారు. ఈ 8 ఏళ్లలో రూపాయి విలువ అత్యంత కనిష్ఠ స్థాయికి చేరిందన్న కేటీఆర్ 45 ఏళ్లలో అత్యధిక నిరుద్యోగం దాపురించిందని పేర్కొన్నారు. ఇక 30 ఏళ్ల గరిష్ఠానికి ద్రవ్యోల్బణం చేరిందని, ప్రపంచంలోనే అత్యధిక ఎల్పీజీ ధరలు దేశంలోనే ఉన్నాయని ఆయన తెలిపారు. 42 ఏళ్లలో అత్యంత దారుణ స్థితికి ఆర్థిక వ్యవస్థ దిగజారిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# గౌతమ బుద్ధుని బోధనలను స్మరించుకున్న సీఎం కేసీఆర్




హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిది: గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా.. ఆయన బోధనలను తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు స్మరించుకున్నారు. ప్రపంచ మానవాళికి బుద్ధుడు నేర్పించిన శాంతి, సహనం, అహింసామార్గాలు నేటికీ అనుసరణీయమైనవని అన్నారు. తెలంగాణ నేల బౌద్ధానికి ప్రధాన కేంద్రంగా ఉందని, గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో బౌద్ధం పరిఢవిల్లిందని పేర్కొన్నారు.కృష్ణానది ఒడ్డున ప్రకృతి రమణీయతల నడుమ అన్ని హంగులతో నాగార్జున సాగర్‌లో అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న 'బుద్ధవనం' బౌద్ధ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించి, జాతికి అంకితం చేసిందని చెప్పారు. బుద్ధుని జీవిత చరిత్ర, బోధనలు తదితర సమస్త సమాచారంతో కూడిన బుద్ధవనం ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా భాసిల్లనున్నదన్నారు. సర్వ జన సంక్షేమం, ప్రేమ, శాంతి, సహజీవనాలతో కూడిన ప్రగతి దిశగా గౌతమ బుద్ధుని మార్గంలో తెలంగాణ ప్రభుత్వం పయనిస్తున్నదని కేసీఆర్ పేర్కొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి..: ఇందిరా శోభన్ డిమాండ్



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే అమలు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత, సెర్చ్ కమిటీ చైర్‌పర్సన్ ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రెండేళ్లుగా ఉద్యోగాలు లేక రోడ్డునపడ్డ 7,651 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటామని చెప్పి ఆశలు రేపిన ప్రభుత్వం, ఆచరణలో వారి ఆనందంపై నీళ్లు చల్లిందని అన్నారు. రెండు నెలలుగా ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోకుండా తాత్సారం చేయడంలో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ఇందిరా శోభన్ ప్రశ్నించారు. క్షేత్రస్థాయి పనుల్లో ఎంతో అనుభవం ఉన్న ఉపాధి హామీ ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని ఆరోపించారు. రెండు నెలలైనా అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్లలో మళ్లీ ఆందోళన మొదలైందని ఆమె చెప్పారు. ఉద్యోగాల నుంచి తొలగించారన్న మానసిక క్షోభతో గతంలో 60 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ఒకవైపు పాదయాత్ర, మరోవైపు న్యాయ పోరాటం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హాను కలిసిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కట్టుబడాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను మానవతా దృక్పథంతో తక్షణమే విధుల్లోకి తీసుకుంటూ జీవో జారీ చేయాలని ఇందిరాశోభన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



మంచిర్యాల బ్యూరో, మే16, ప్రజాపాలన :రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి సందీవక్కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, విద్య, పోలీసు సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యశాఖ కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 23 నుండి జూన్ 1వ తేదీ వరకు జరగనున్న పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, ప్రధానంగా ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు కొనసాగుతాయని, పరీక్ష ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా ఏర్పాట్లతో పాటు వైద్య సేవల కొరకు ఆశ వర్కర్, ఆరోగ్య కార్యకర్తలను నియమించి ఓ.ఆర్.ఎస్, ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుగుణంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు బస్సులు నడిపించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.సి.పి. అఖిల్ మహాజన్ తో కలిసి జిల్లా విద్య, రవాణ, పోలీసు, పంచాయతీ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 58 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, జిల్లా రవాణ అధికారి కిష్టయ్య, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వెరీ పెన్ని హెల్ప్ డెన్మార్క్ వారిచే ట్రై సైకిల్ వితరణ




మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి:ఎస్ వెరీ ఫన్నీ హెల్ప్ డెన్మార్క్ వారి ఆర్థిక సహకారంతో హెల్పింగ్ హాండ్స్ ద్వారా అల్లా సాహెబ్ చిన్న పేర్ సాహెబ్ ఖమ్మం పాడు గ్రామం లో అతనికి అందజేసినారు ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, బ్రాంచ్ మేనేజర్ అత్తులూరి మధులిక, సూపర్వైజర్ శివరామకృష్ణ, అనిల్ , నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరావు పేటలో బౌద్ధ ధర్మం వేడుకలు



దండేపెల్లి , మే16, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా దండేపెల్లి మండలం లోని ధర్మారావుపేట లో బహుజనులు తథాగత్ గౌతమ బుద్ధుని 2566 వ. జన్మదిన వేడుకలు తొలిసారిగా ఆ గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఎం.టి.బి.ఎఫ్ ( ముంబై ) నాయకులు కాశవేణి చంద్రన్న బెస్త ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు గురువు ఐన బుద్ధుడి వేడుకలు తన స్వగ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. జ్ఞానశిల్పి బుద్ధుడి ఆలోచన విధానం సర్వ జీవరాశులకి మానవులకి సుఖ సంతోషాల్ని, లోకశాంతిని, మనశ్శాంతిని ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాన్ని మనం స్వంత జీవితాల్లో అనుసరించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జయంతి సంబురాల్లో అంబెద్కర్ సంఘం నాయకులు లక్ష్మణ్ దాసరి, నరేందర్, కొల్లూరి రవికుమార్, గజ్జెల సాగర్, దాసరి రాజేందర్, స్వామి, పలాజీ తిరుపతి లతోపాటు చిన్నారులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన ఎక్కాహం భజన



మంచిర్యాల బ్యూరో, మే16, ప్రజాపాలన:మంచిర్యాల వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో స్థానిక విశ్వనాథ స్వామి కాలక్షేప మండపంలో 24 గంటల ఎక్కాహం అఖండ భజన సోమవారం ముగిసింది. వాసవీక్లబ్స్ ఆధ్వర్యంలో మంచిర్యాల విశ్వనాధ స్వామి ఆలయంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో నెల రోజుల వైశాఖ మాసం అమ్మవారి ఉత్సవాలలో భాగంగా బెల్లంపల్లి భజన బృందం వారిచే 24 గంటల భజన కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ల సంయుక్త సౌజన్యంతో ఎక్కహం భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ భజన ఆదివారం ఉదయం 10 గంటల నుండి సోమవారం ఉదయం10 గంటల వరకు సాగింది . ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్స్ క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాల మోహన్, రీజియన్ ఛైర్మన్ వుత్తూరి రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల ముఖేష్, యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి కమలాకర్, వాసవిక్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, వనితాక్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి ధనలక్ష్మి, కార్యదర్శి గంప వాసవి , కోశాధికారి కటకం సునీత, యూత్ క్లబ్ అధ్యక్షుడు మల్యాల యోగేశ్వర్, కోశాధికారి బోనగిరి సాయి , మాజీ అధ్యక్షుడు పాత సాయి సూరజ్, కపుల్స్ అధ్యక్షులు గడ్డం రమాదేవి రమేష్, కోశాధికారి బజ్జూరి శ్రీవాణి శ్రీనివాస్, బెల్లంపల్లి భజన బృందం సభ్యులు చిలువేరు దయాకర్ , సిద్దంశెట్టో శ్రీనివాస్, తనుకు నందయ్య, కొత్త సురేందర్, ఇ ఓ ముక్తా రవి , వాసవిక్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

**పౌర్ణమి సందర్భంగా అన్నదానం**

వాసవి క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద అన్నదానం నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంకు దాతగా సహకరించిన నేరెళ్ళ విజయలక్ష్మి – శంకరయ్య గార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు నెరెళ్ళ శ్రీనివాస్– సరిత అన్నదానం చేపట్టారు.ఈ అన్నదాన కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ, కార్యదర్శి నలుమాసు ప్రవీణ్, వాసవిక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు కటకం హరీష్, క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్, తంగెడిపల్లి సత్యవర్ధన్ , చందూరి ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న స్థాయి కమిటీ సమావేశం

### జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

మంచిర్యాల బ్యూరో, 16, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గం?ల నుండి 11 గం?ల వరకు స్థాయి కమిటీ–2 (గ్రామీణాభివృద్ధి), 11 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం?ల వరకు స్థాయి కమిటీ–3 (వ్యవసాయం), మధ్యాహ్నం 12 గం?ల నుండి 1 గం॥ల వరకు స్థాయి కమిటీ–4 (విద్య, వైద్య సేవలు), 1 గం?ల నుండి 2 గం॥ల వరకు స్థాయి కమిటీ–5 (మహిళా సంక్షేమము), మధ్యాహ్నం 3 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు స్థాయి కమిటీ–6 (సాంఘిక సంక్షేమం), 4 గం?ల నుండి 5 గం?ల వరకు స్థాయి కమిటీ – 7 (నిర్మాణ పనులు), స్థాయి కమిటీ–1 (ప్రణాళిక, ఆర్థిక) సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి



మంచిర్యాల బ్యూరో, మే16, ప్రజాపాలన :ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుండి నాణ్యమైన వడ్లు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. సోమవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని దండేపల్లి, లింగాపూర్, నెల్కివెంకటాపూర్ కొనుగోలు కేంద్రాలతో పాటు హాజీపూర్, జన్నారం మండల కేంద్రాలలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు కల్లాల వద్దనే తప్ప, తాలు లేకుండా చూసుకొని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావడంతో పాటు తేమ శాతాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు. కేంద్రాల నిర్వాహకులు సైతం కొనుగోలు సమయంలో ధాన్యం నాణ్యతను పరిశీలించాలని, రైతులకు త్రాగునీరు, నీడ ఇతరత్రా మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

## దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు

### జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి



ఆసిఫాబాద్ జిల్లా మే16(ప్రజాపాలన, ప్రతినిధి) : దళితుల అభ్యున్నతి, ఆర్థిక అభివృద్ధి, దిశగా ప్రభుత్వం దళిత బందు కార్యక్రమాన్ని చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం దళిత బంధు పథకం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపికైన 18 మంది లబ్ధిదారులకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవా లక్ష్మీ, ఎమ్మెల్సీ దండే విట్టల్,ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రూ 10 లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 12 మంది లబ్ధిదారులకు ట్రాక్టర్లు, ముగ్గురికి కార్లు, ముగ్గురికి ఆటో ట్రాలీ లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డి సంజీవన్, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపి మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మరో వివాదంలో అక్బరుద్దీన్

ముంబై, మే 16, :ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ మరోసారి వివాదాల్లో నిలిచారు. అక్బరుద్దీన్ శుక్రవారం మహారాష్ట్రలో పర్యటించారు. ఔరంగాబాద్‌లో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి వద్ద అక్బరుద్దీన్ పుష్ప నివాళి అర్పించారు. రాజ్ థాకరే గురించి మాట్లాడేందుకు తాను ఇక్కడకు రాలేదన్నారు. గుర్తింపు లేని వారి గురించి ఎందుకు మాట్లాడాలని.. స్వంత ఇళ్ల నుంచే పంపించేసిన వారి గురించి ఏం మాట్లాడాలని ప్రశ్నించారు. ఎవరి గురించి భయపడేది లేదన్నారు. అక్బరుద్దీన్ మహారాష్ట్రకు రావడాన్ని శివసేన, బీజేపీలు తప్పుపట్టాయి. లౌడ్ స్పీకర్ వివాదానికి తెరలేపిన రాజ్ థాక్రేపై పేరు ప్రస్తావించకుండా అక్బరుద్దీన్ విమర్శలు గుప్పించారు. తాను ఎవరిని చెడ్డవారిగా చూపించడానికి ఇక్కడకి రాలేదని ఆయన అన్నారు. కనీసం గుర్తింపు పొందే అర్హతలేని వారికి ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కుక్కలు మొరిగితే మొరగనివ్వండి. కుక్కల పని మొరగడమే. సింహాలు తమ దారిన తాము నడుచుకుంటూ వెళ్తాయని అక్బరుద్దీన్ అన్నారు. అక్బరుద్దీన్ ఔరంగజేబు సమాధిని సందర్శించడం ద్వారా మతవిద్వేషాలను పెంచుతున్నారంటూ శివసేన, బీజేపీలు మండిపడ్డాయి. ఒవైసీ మతపరమైన ఉద్రిక్తతలను రేకెత్తిస్తున్నారని శివసేనకు చెందిన చంద్రకాంత్ ఖైరే ఆరోపించారు. క్రూరమైన మొఘల్ చక్రవర్తి సమాధిని సందర్శించినందుకు అక్బరుద్దీన్ ఒవైసీపై కఠిన చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర నవనిర్మాణ సేన కోరింది. చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే ఆయనపై పార్టీ చర్యలు తీసుకుంటుందని ఎంఎన్ఎస్ నేత గజానన్ కాలే అన్నారు. అదేవిధంగా అక్బరుద్దీన్ ఒవైసీపై దేశద్రోహం కేసు పెట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది.

## తెలంగాణ ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలనేదే కేసీఆర్ లక్ష్యం

కరీంనగర్, మే 16 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ సంతోషంగా ఉండాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం కరీంనగర్ రూరల్ మండలం మొగదుంపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ పథకం కింద నిర్మించిన ఇండ్లకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలు అందరూ సంతోషంగా ఉండాలనేదే కెసిఆర్ లక్ష్యమని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తో పేదల కల సాకారం అయిందన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి డెబ్బై నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఏ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి కి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలన్న ఆలోచన రాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతు బంధు, రైతు బీమా, సాగుకు 24 గంటల ఉచిత కరెంటు, దళిత బందు లాంటి పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో నైనా అమలు అవుతున్నాయా అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నీటి ద్వారా మండుటెండలో సైతం మత్తడి జరుగుతోందన్నారు. నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష 116 రూపాయలను ప్రభుత్వమే అందజేస్తుంది అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన గర్భిణీలకు కెసిఆర్ కిట్ అందజేయడం జరుగుతుందన్నారు. జ్యోతిబా పూలే గురుకులాల్లో మెరుగైన విద్యాబోధన జగడం జరుగుతుందన్నారు. పేదలు, రైతులు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల సంక్షేమం కోసం వందల సంఖ్యలో పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. దశలవారీగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మగ్దుంపూర్ గ్రామంలో 52 మందికి గాను 40 మందికి ఇండ్లను అందజేయడం జరిగిందని మిగిలిన 12 మందికి త్వరలోనే పట్టాలు అందజేయడం జరుగుతుందన్నారు. మంత్రి అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, జడ్పిటిసి, ఎంపీటీసీ దేవనపల్లి పుష్ప అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆనందరావు, శ్రీనివాస్ సంపత్, జక్కన్న నరసయ్య తహసీల్దార్ వెంకట్ రెడ్డి, బండ తిరుపతి టిఆర్ఎస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్‌బండ్ అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ : మినీ ట్యాంక్‌బండ్‌ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మినీ ట్యాంక్‌బండ్‌లో భాగంగా చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. నెక్లెస్ రోడ్డు, ఐలాండ్, సస్పెన్షన్ బ్రిడ్జ్, శిల్పారామం తదితర పనులన్నీ పూర్తి అయితే ఆహ్లాదకరంగా మారుతుందన్నారు. ఎకరాల స్థలంలో ఐలాండ్ ఏర్పాటు చేయడమే కాకుండా.. లక్నవరం తరహాలో సస్పెన్షన్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తామని, హెలీపాడ్, రెస్టారెంట్లతో అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. 2014 నుంచి ఇప్పటివరకు ట్యాంక్‌బండ్‌ను విడతలవారీగా ప్రతి సంవత్సరం అభివృద్ధి చేస్తూ వస్తున్నామని, ఇందుకు సంబంధించిన ఫొటోలను, వీడియోలను సేకరించాలన్నారు.

## సామాన్యుడికి సెయింట్ హోదా..

చెన్నై, మే 16,:చరిత్రలో మొట్టమొదటిసారి ఒక భారతీయుడైన సామాన్యుడికి పునీత హ్దా దక్కుతోంది. ఈ హోదా దక్కడం క్రైస్తవంలో అత్యున్నత గౌరవం. వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్.. మన దేశానికి చెందిన దేవసహాయం పిళ్లైకు పునీత హోదా ప్రకటించనున్నారు. దేవసహాయంతో పాటు మరో తొమ్మిది మందికి ఇవాళ సెయింట్‌హోద్ ప్రకటించనున్నారు. దేవసహాయం 1712 ఏప్రిల్ 23న తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలో మారుమూల గ్రామమైన నత్తాలంలో జన్మించారు. ఆయన తండ్రి వాసుదేవన్ నంబూద్రి బ్రాహ్మణుడు. తల్లి జానకమ్మ.. నాయర్ సామాజకవర్గానికి చెందిన వారు. దేవసహాయం పిళ్లై హిందూ సంస్థానమైన ట్రావన్‌కోర్ మహారాజు మార్తాండ వర్మ వద్ద పని చేశారు. ఈ సమయంలో ఒక డచ్ దేశానికి చెందిన నావికాదళ కమాండర్ బంధీగా ఉండేవారు. అతడి ద్వారా క్రైస్తవం గురించి తెలుసుకున్న దేవసహాయం పిళ్లై 1745లో క్రైస్తవంలోకి మారారు. అయితే, ఆ రోజుల్లో దేవసహాయం పిళ్లై క్రైస్తవంలోకి మారడాన్ని సమాజం జీర్ణించుకోలేదు. అందరూ ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అప్పటి రాజు కూడా దేవసహాయం చర్యను వ్యతిరేకించారు. ఆయనను ఉద్యోగం నుంచి తీసేశారు. అతడికి కారాగార శిక్ష విధించారు. క్రైస్తవ మతంలోకి మారిన దాదాపు ఏడేళ్ల తర్వాత 1752 జనవరి 14న స్థానికంగా ఒక అడవిలో దేవసహాయాన్ని కాల్చేశారు. అప్పటి నుంచి దక్షిణ భారతదేశంలోని క్రైస్తవులు దేవసహాయం పిళ్లైను అమరుడిగా చూస్తారు. 2004లో తమిళనాడు బిషప్స్ కౌన్సిల్, కాన్ఫరెన్స్ ఆఫ్ కాథలిక్ బిషప్స్ ఆండ్ ఇండియా సంస్థలు దేవసహాయం పిళ్లైకు పునీత హోదా ఇవ్వాలని వాటికన్‌ను అభ్యర్థించాయి. దీంతో 2020 ఫిబ్రవరిలో ఆయనకు పునీత హోదాను వాటికన్ ప్రకటించింది.

## గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ ముళ్లు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేయడంతో మంత్రి కేటీఆర్ ఆగ్రహంవ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపీనాథ్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, ఉద్యమకాలం నుంచి పనిచేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేయడంతో పాటు రాజీనామాకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే రాజీనామా వద్దని పలువురు సీనియర్ నేతలు వారించినట్లు సమాచారం. అదే విధంగా గ్రేటర్ లోని అన్ని నియోజకవర్గాల్లో అసంతృప్తి తారాస్థాయికి చేరింది. టికెట్ రాని పక్షంలో పార్టీ మారే ఆలోచనలో ఆశావాహులు ఉన్నట్లు సమాచారం.గ్రేటర్‌లో 150 డివిజన్లలో పోటీ చేసిన టీఆర్ఎస్ 56 స్థానాలకే పరిమితం కావడం నేతల మధ్య వర్గపోరును స్పష్టం చేసింది. రాష్ట్రంలో అధికారంలో ఉండి తక్కువ స్థానాల్లో గెలువడంతో అధినేత సైతం నేతలపై ఆగ్రహించారు. ఏదీ ఏమైనప్పటికీ ఎక్స్ అఫీషియోలతో అధికారం చేజిక్కించుకున్నప్పటికీ వర్గపోరు మాత్రం సమసి పోలేదు. మరింత ఎక్కువ అయింది. దీంతో రాబోయే ఎన్నికల్లో మరింత గడ్డుకాలం ఎదుర్కొనే అవకాశం ఉంది. గ్రేటర్ ఎన్నికల్లోస్థానిక ఎమ్మెల్యేలు కార్పొరేటర్ అభ్యర్థులకు సహకరించకపోవడంతోనే ఓటమిపాల్కెనట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక వైపు కార్పొరేటర్లు, పార్టీ నేతలు సిట్టింగ్ లకు సహకరిస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# దళిత బంధు పథకం దళిత జీవితాల్లో వెలుగులు నింపాలి

కరీంనగర్, ప్రజాపాలన ప్రతినిధి : దళిత బంధు పథకముతో తమ కాళ్ళపై తాము నిలబడేడవే కాకుండా పది మందికి ఉపాధి కల్పించేలా ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం నగరంలోని గీతాభవన్ దగ్గర వడ్లూరి శ్రావణ్ శ్రీ లక్ష్మి మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీస్ షాపును, కాడె రాజశేఖర్ సుభాష్ నగర వద్ద ఎస్.కె.లైటింగ్ అండ్ టెంట్ హౌజ్, గసికంటి అరుణ్ కుమార్ గాంధీరోడ్ వద్ద వాయుపుత్ర ఎలక్ట్రికల్స్ దళిత బంధు పథకం ద్వారా లబ్దిపొందిన 3యూనిట్లను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, నగర మేయర్ వై.సునీల్ రావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల కండ్లలలో ఆనందం, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకం అమలు చేస్తుందని అన్నారు. దళిత బంధు ద్వారా మంజూరైన యూనిట్లను సక్రమంగా నడిపించుకుంటూ ఆర్థికాభివృద్ధి సాధించాలని అప్పుడే రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుల ఆర్థికాభిఫృద్ధి సాధనపై కన్న కలలు నిజమవుతాయని అన్నారు. ఈ సందర్భంగా దళిత బంధు పథకం ద్వారా లబ్దిపొందిన వారిని మంత్రి యూనిట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వడ్లూరి శ్రావణ్ మాట్లాడుతూ దళిత బంధు పథకం మంజూరు కాకముందు మొబైల్స్ రిపేర్లు చేసుకుంటూ చాలీచాలని డబ్బుతో పూట గడవకుండా ఎన్నో రోజులు పస్తులు ఉండేవాడినని, దళిత బంధు పథకం మంజూరైనందుకు సొంతంగా మొబైల్ షాప్ కు యాజమాని అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

దళిత పథకం ద్వారా లబ్దిపొందిన ఎస్.కె.లైటింగ్ అండ్ టెంట్ హౌజ్ యజమాని కాడె రాజ శేఖర్ మాట్లాడుతూ తాను గతంలో టెంట్ హౌజ్ సామాన్లు అద్దెకు తెచ్చుకుని వచ్చిన లాభంలో 90 శాతం అద్దె చెల్లించి, కేవలం మిగిలిన 10 శాతంతోనే కాలం వెళ్లదీసే వాడినని, ఇప్పుడు నూటికి నూరు శాతం లాభం పొందుటకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించిందని అన్నారు. గసికంటి అరుణ్ కుమార్ గతంలో బిల్డింగ్ మెటీరియల్స్ సప్లై చేస్తూ చాలి చాలని లాభంతో కుటుంబాన్ని పోషించేవాడినని, ఇప్పుడు నేను దళిత బంధు పథకం మంజూరు ద్వారా వాయుపుత్ర ఎలక్ట్రికల్స్ షాపుకు యజమానిగా మారారని సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నగరంలోని పద్మనగర్ లో గిరిజన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ కు భూమి పూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాలు, గిరిజన, మైనారిటీ అల్పసంఖ్యాకులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. జిల్లాలో గిరిజన మహిళలు వేరే ప్రాంతం నుండి వలస ద్వారా ఇక్కడికి వచ్చి జీవనోపాధి గడుపుతున్న వారికి వసతి కల్పించాలనే ఉద్దేశ్యంతో 2 కోట్ల 75 లక్షల వ్యయంతో వంద మంది బస చేయుటకు వీలు కల్పిస్తూ నిర్మించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ వసతి గృహం ఒక సంవత్సరంలో అందుబాటులోకి వస్తుందని మంత్రి తెలిపారు. అదే విధంగా డిగ్రీ, ఇంజనీరింగ్ చేస్తున్న గిరిజన విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కనుమల్ల విజయ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సహాయ సంచాలకులు, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం కరీంనగర్ వారిచే జారీ చేయడమైనది

# చిదంబరానికి సీటు హుళక్కేనా..?



చెన్నై, మే 16, : కాంగ్రెస్ చింతన్ శిబిర్ తీర్మానాలతో పార్టీకి ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందన్నది రానున్న రోజుల్లో తేలుతుంది. అయితే ఆ పార్టీ సీనియర్ నాయకుడు పి. చిదంబరానికి మాత్రం తక్షణమే ఎదురు దెబ్బ తగిలేలా ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. త్వరలో జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో తమిళనాడు నుంచి పీ. చిదంబరం ను రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ హై కమాండ్ ఇప్పటికే ఒక నిర్ణయం తీసుకుంది.తీరా ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత పార్టీలోని ఆయన వ్యతిరేకులు చిదంబరం అభ్యర్థిత్వానికి మోకాలడ్డుతున్నారు. ఇందుకు వారు చిదంబరం తనయుడు కార్తి ఇప్పటికే ఎంపీగా ఉన్నందున తాజా చింతన్ శిబిర్ తీర్మానం మేరకు ఒక కుటుంబానికి ఒకే పదవి ప్రకారం చిదంబరంకు రాజ్యసభ టికెట్ ఇవ్వడం సరికాదన్న వాదనను తెరమీదకు తీసుకు వచ్చారు. చిదంబరం ను తమిళనాడు నుంచి రాజ్యసభకు పంపాలన్నది కాంగ్రెస్ హైకమాండ్ యోచన. త్వరలో జరగనున్న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో తమిళనాడులో 6 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఆరింటిలో నాలుగు సునాయాసంగా ఆ రాష్ట్రంలోని అధికార డీఎంకే గెలుచుకుంటుంది. మిత్రపక్షమైన కాంగ్రెస్ కు ఆ నాలుగింటిలో ఒక స్థానాన్ని కేటాయించేందుకు డీఎంకే అంగీకరించింది.ఆ స్థానం నుంచే చిదంబరం రాజ్యసభకు ఎంపిక కావాల్సి ఉంది. సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కు ఆర్థిక అంశాలపై మంచి పట్టు ఉంది. మోడీ ఆర్థిక విధానాలకు ఎండగట్టడంలో దిట్ట.. అటువంటి నేత రాజ్యసభలో ఉంటే కాంగ్రెస్ వాణిని మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుందన్నది పార్టీ అధిష్ఠానం భావిస్తున్నది. అయితే పార్టీలో మాత్రం చిదంబరం పట్ల ఒక స్థాయిలో వ్యతిరేకత ఉంది.ఆయన మేధో అహంకారం కారణంగా సీనియర్లు, జూనియర్లు అన్న తేడా లేకుండా పార్టీలో అందరూ చిన్నబుచ్చుకోవలసిన పరిస్థితిని పలుమార్లు ఎదుర్కొన్నారు. ఆ కారణంగానే బహిరంగంగా ఎవరూ ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడకపోయినా, మద్దతుగా నిలిచేందుకు కూడా ఎవరూ ముందుకు రారు. ఇప్పుడు ఒక కుటుంబానికి ఒకే పదవి అన్న చింతన్ శిబిర్ తీర్మానాన్ని చూపుతూ పార్టీలో ఆయన రాజ్యసభ అభ్యర్థిత్వానికి వ్యతిరేకత ఎదురౌతున్నది. చివరికి పార్టీ అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుంటుందన్నది వేచి చూడాలి.

# ముందస్తు అడుగులు పడుతున్నాయా..?




హైదరాబాద్, మే 16, :తెలంగాణలో రాజకీయం రోజు రోజుకు వేడెక్కుతోంది. రేపో మాపో ఎన్నికలు ముంచుకొస్తున్నాయి అనే విధంగా రాజకీయ పార్టీలు, పరుగులు తీస్తున్నాయి. మరో వంక ముఖ్యమంత్రి కేసీఆర్, ఒక సారి అచ్చొచ్చిన, 'ముందస్తు' కు మరోసారి వెళతారనే వదంతులు, ఊహాలు, ఊహాగానాలు, వ్యూహాగానాలు చాలా కాలంగా ఇటు పొలిటికల్ సర్కిల్స్'లో అటు మీడియా వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అయితే. ముఖ్యమంత్రి కేసీఆర్, అదే విధంగా అధికార తెరాస ముఖ్య నాయకులు మాత్రం ముందస్తు ముచ్చటే లేదని తేల్చి పారేస్తున్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్' అయితే మీడియా సమావేశంలోనే, "ముందస్తుకు వెళ్ళడం లేదు. ఐదేళ్ళ గడువు ముగిసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తాం, మళ్ళీ అధికారంలోకి వస్తాం" , అని కుండబద్దలు కొట్టారు. అయితే ఆయన అంత గట్టిగా చెప్పడం వల్లనే ముందస్తు అనుమానాలు మరింత బలపడుతున్నాయని ప్రతిపక్ష పార్టీలు అంతే గట్టిగా ముందస్తు తథ్యం అంటున్నాయి.టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, అయితే, ముందస్తు ఖాయమని అంటున్నారు. వచ్చే సంవత్సరం ప్రధమార్థంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలతో పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ఆయన చాలా విశ్వాసంతో ఉన్నారు. మరోవంక ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందస్తుకు వెళితే, ఆయన వెంట కేసీఆర్ కూడా వెళతారని కొందరు రాజకీయ విశ్లేషకులు, జోస్యం చెపుతున్నారు. అయితే, ఎవరు ఏమనుకున్నా చివరకు నిర్ణయం తీసుకోవలసింది, ముఖ్యమంత్రి కేసీఆర్. ఆ తర్వాత, ముందస్తు బంతి కేంద్రంకోర్టుకు చేరుతుంది. ఆపైన ఏమి జరుగుతుంది అనేది ప్రస్తుతానికి సమాధానం చిక్కని చిక్కు ప్రశ్న. అందుకే ముఖ్యమంత్రి రెండు ఆలోచనలతో ఉన్నారని అంటున్నారు. అసెంబ్లీ రద్దు చేసిన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే ఎన్నికలు జరపక పోయినా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించినా, తమ పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా చిక్కుల్లో పడిపోతుందని ఆలోచిస్తున్నారని, అందుకే స్థిరమైన నిర్ణయంతీసుకోలేదని, తెరాస వర్గాలు అంటున్నాయి.అయితే, ఇప్పుడు బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, తెలంగాణలో తాము ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని కేసీఆర్ సిద్ధంగా ఉన్నారా అంటూ సవాలు విసిరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ సవాలు విసిరారు. ఈనేపథ్యంలో, మరో మారు ముందస్తు ఎన్నికలపై చర్చ మొదలైంది. అమిత్ షా స్వయంగా సవాలు విసిరారు కాబట్టి, అసెంబ్లీ రద్దు చేసిన వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, పరిశీలకులు భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితిలో ముందస్తుకు వెళ్లేందుకు తెరాస సిద్దంగా ఉందా అంటే, రాజకీయ, మీడియా వర్గాల్లోనే కాదు, తెరాసలోనూ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే, కేసీఆర్ హ్యాట్రిక్ కల కలగానే మిగిలిపోతుందని,పీకే టీమ్ నిరహించిన స్వీయ సర్వేలలో స్పష్టమైందని, అందుకే ముఖ్యమంత్రి ముందస్తు అలోచనని వెనక్కి నెట్టారని అంటున్నారు.అయితే, సమయము గడిచే కొద్దీ పరిస్థితి మరింత చేజారిపోయే ప్రమాదంలేకపోలేదనే హెచ్చరికలు వినవస్తున్నాయని తెరాస వర్గాలు ఆందోళన వ్యక్త పరుస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంతో కయ్యానికి కాలు దువ్వడంతో, కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని సమస్యలు సృష్టించే ప్రమాదం లేక పోలేదని అంటున్నారు.ఇప్పటికే, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేనంతటి ఆర్థిక సంక్షోభంలో మునిగి తేలుతున్న రాష్ట ప్రభుత్వం ముందు ముందు మరింతగా ఆర్థిక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని అంటున్నారు. మరో వంక కేంద్ర ప్రభుత్వం, ఒక్క తెలంగాణకే కాకుండా దేశం మొత్తంలో ఆర్థిక క్రమశిక్షణ పేరిట, రాష్ట్రాల అప్పులకు కళ్ళెం వేసేవిధంగా నట్లు బొట్లు బిగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ పూచికత్తుతో వివిధ కార్పొరేషన్ల ద్వారా సేకరిస్తున్న రుణాల వివరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వ అప్పుల్లో చేర్చి, ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి తెచ్చే ప్రయత్నాలకు శ్రీకారం చుడుతోంది. అదే జరిగితే, అప్పులు ఆగిపోతాయి. అప్పులు ఆగిపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి. సంక్షేమ పథకాలు ఆగిపోతే, ఓటు బ్యాంకు దివాలా తీస్తుంది. అందుకే ఆ పరిస్థితి రాకముందే, ముందస్తుకు వెళ్లి అదృష్టాన్ని పరీక్షించుకోవడం ఉత్తమమనే అభిప్రాయం కూడా అధికార పార్టీ నాయకులు వ్యక్త పరుస్తునారు. ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి అయితే, అమిత్ షా సవాలును స్వీకరించేది లేదని, తెరాస నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే బాల్కా సుమన్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్'ఎప్పుడోనే ముందస్తు ఎన్నికల ఆలోచన లేదని స్పష్టం చేశారని ఆయన చెప్పుకొచ్చారు.అయితే, వ్యూహ ప్రతి వ్యూహాల నడుమ సాగుతున్న రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా జరగవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.



హిందుస్థాన్ బయో సైన్సెస్ లిమిటెడ్
ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171, వెబ్‌సైట్: www.hindustanbiosciences.in,
ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

నోటీస్

విషయం: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 క్రింద బోర్డు సమావేశం వర్తమానం

యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్‌గా ఎక్స్ఛేంజికి ఇలా తెలియజేయబడుతుంది. మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం శుక్రవారం 27 మే, 2022, మధ్యాహ్నం 2.00 గం.లకు దిగువ వాటిని పరిశీలించేందుకు కంపెనీ నమోదిత కార్యాలయం ప్లాట్ నెం. 31, సాగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లో జరుగుతుంది.

1. 31.03.2022తో అంతమైన మూడు నెలలు మరియు సంవత్సర కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలు పరిశీలించి ఆమోదించుటకు.
2. 31.3.2022తో అంతమైన సంవత్సరానికి ఆడిట్ రిపోర్టు పరిశీలించి ఆమోదించుటకు.
3. ఆర్థిక సంవత్సరం 2022-23 కోసం సెక్రటేరియల్ ఆడిటర్ నియామకానికి ఆమోదించుటకు.
4. ఆర్థిక సంవత్సరం 2022-23 కోసం కంపెనీ యొక్క ఇంటర్నల్ ఆడిటర్‌ను నియమించుటకు.
5. కంపెనీ యొక్క కంపెనీ సెక్రటరీ-కం-కంప్లైన్స్ ఆఫీసర్ శ్రీమతి టి. కమలకుమార్ రాజీనామాను ఆమోదించుటకు, కంపెనీ యొక్క కంపెనీ సెక్రటరీ-కం-కంప్లైన్స్ ఆఫీసర్‌గా శ్రీమతి మానస ఠాకూర్ నియామకాన్ని ఆమోదించుటకు.
6. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున
సం/-
జె.వరుణ వర్మ
ప్రదేశం: హైదరాబాద్ డైరెక్టర్
తేది : 13-5-2022 (DIN:00515430)


## విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స..
## పూడుకుపోయిన యోని ముఖద్వారం పునర్‌నిర్మాణం



హైదరాబాద్, మే 16, ప్రజాపాలన ప్రతినిదిపది వేల మందిలో ఒకరిలోనే తలెత్తే ఈ అరుదైన సమస్యని డాక్టర్ల బృందం విజయవంతంగా సరిచేసింది. యోని ముఖద్వారం పూడుకుపోవడంతో తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న 15 ఏళ్ల బాలికకు శస్త్ర చికిత్స ద్వారా రెనోవా -లంగర్‌హౌజ్ ఆసుపత్రి డాక్టర్లు నయం చేశారు. ఆసుపత్రికి చెందిన డాక్టర్ పద్మావతి కపిల, డాక్టర్ వెంకటరెడ్డి బృందం యువతికి అవసరమైన పరీక్షలు నిర్వహించి%ా% శస్త్ర చికిత్సతో ఆమెకు సాధారణ జీవితాన్ని ప్రసాదించారు. యోని ముఖద్వారం మూసుకుపోవడంతో కలుషితమైన ద్రవపదర్థాలు పేరుకుపోయి ఆ బాలిక తీవ్ర కడుపునొప్పితో బాధపడిందని చెప్పారు.వైద్య పరీక్షల్లో బాలిక అంతర్గత పునరుత్పత్తి అవయవాలు సరిగానే ఉన్నాయని గుర్తించామని, శస్త్ర చికిత్స ద్వారానే యోని ముఖద్వారాన్ని సరిచేయాలని నిర్ణయించామన్నారు. శస్త్ర చికిత్స అనంతరం మూడు రోజుల్లోనే బాలిక కోలుకుని డిశ్చార్జ్ అయ్యిందని చెప్పారు. భవిష్యత్‌లో లైంగికపరమైన, సంతాన పరమైన సమస్యలేవి ఆ బాలికకు ఎదురుకావన్నారు. ప్రస్తుతం చాలా మంది మహిళలు ఈ తరహా సమస్యలు ఎదుర్కొంటున్నారని, అయితే సకాలంలో వైద్యులను సంప్రదిస్తే మెరుగైన వైద్యం ద్వారా తీవ్ర దుష్పరిణామాలు రాకుండా చికిత్స అందించేందుకు వీలుంటుందని డాక్టర్లు తెలిపారు.

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 17, మే 2022

## స్నేహమొక్కటి నిలిచి వెలుగును

ఉస్తాద్ బడే గులామ్ అలీఖాన్ ఎప్పుడు మద్రాసు వచ్చినా ఘంటసాల ఇంట్లో బస చేసేవారు. ఇప్పటిలా ఉదయమొచ్చి సాయంత్రానికి వెళ్లిపోవడం కాదు. నెలా రెండు నెలలు ఉండిపోవడమే. మేడ మీద వారు ఉంటే అన్నము, రొట్టెలు నిరాటంకంగా ఘంటసాల ఇంటి నుంచి వెళ్లేవి. బడే గులామ్ అలీఖాన్ 'మొఘల్ ఏ ఆజమ్'లో నాలుగైదు నిమిషాల ఆలాపనకు 25 వేల రూపాయలు తీసుకున్నారు. 1960లో. అంటే నేటి విలువ 20 కోట్లు. అంత ఖరీదైన, మహా గాత్ర విద్వాంసుడైన బడే గులామ్ అలీఖాన్ ఏం చేసేవారో తెలుసా? తనకు బస ఇచ్చిన ఘంటసాల స్నేహాన్ని గౌరవిస్తూ, అన్నం పెడుతున్న ఘంటసాల సతీమణి సావిత్రమ్మను గౌరవిస్తూ తాను ఉన్నన్నాళ్లు ప్రతి శుక్రవారం పిలిచి ప్రత్యేకం వారిద్దరి కోసమే పాడేవారు. గంట.. రెండు గంటలు... పాడుతూనే ఉండిపోయేవారు. స్నేహం అలా చేయిస్తుంది. లతా మంగేష్కర్ వృద్ధిలోకి వచ్చిందని ఎవరికో కన్ను కుట్టింది. ఆమెకు స్లో పాయిజన్ ఇచ్చి చంపడానికి వంట మాస్టర్‌ని ప్రవేశ పెడితే స్లో పాయిజన్ ఉన్న వంట తినీ తినీ ఒక్కసారిగా ఆమె జబ్బు పడింది. మూడు నెలలు మంచం పట్టింది. బతుకుతుందో లేదో, మరల పాడుతుందో లేదో తెలియదు. కానీ గీతకర్త మజ్రూ సుల్తాన్‌పురి ఆమెను రోజూ మధ్యాహ్నం చూడటానికి వచ్చేవాడు. సాయంత్రం ఏడూ ఎనిమిది వరకు కబుర్లు చెబుతూ కూచునేవాడు. ఒక రోజు కాదు రెండు రోజులు కాదు... ఆమె తిరిగి రికార్డింగ్ థియేటర్‌లో అడుగుపెట్టే రోజు వరకూ అతడా పని మానలేదు. స్నేహం అలానే చేయిస్తుంది. గబ్బర్‌సింగ్‌గా విఖ్యాతుడైన అంజాద్ ఖాన్, అమితాబ్‌కు ఆప్తమిత్రుడు. కుటుంబంతో గోవా వెళుతూ తీవ్రమైన కారు యాక్సిడెంట్ జరిగితే అందరూ చచ్చిపోతాడనే అనుకున్నారు. అమితాబ్‌కు ఈ విషయం తెలిసి ఆగమేఘాల మీద ఆస్పత్రికి వచ్చాడు. ఇంటికెళ్లక దివారాత్రాలు కాపలా కాశాడు. ఏమి సాయం కావాలంటే ఆ సాయం చేయడానికి సిద్ధం. అతి కష్టమ్మీద అంజాద్ ఖాన్ బతికాడు. స్నేహితుడు అమితాబ్ బచ్చన్ తన కంటికి కునుకు పట్టే అనుమతినిచ్చాడు. ఈద్ అంటారొకరు. పండగ అంటారొకరు. దువా అంటారొకరు. ప్రార్థన అంటారొకరు. మక్కా మదీనాల ఫొటో ఒక గుమ్మం మీద! విఘ్నేశ్వరుడి చిత్రపటం ఒక వాకిలికి! అమ్మ వండితే 'ఖీర్' అంటారొకరు. 'పాయసం' అని లొట్టలు వేస్తారొకరు. విరజాజుల పూలతీవ ఇరు ఇళ్ల మీద ఒక్కలాంటి పరిమళమే వెదజల్లుతుంది. ప్రభాతాన సుప్రభాతం అయితే ఏమిటి... వినిపించే అజాన్ అయితే ఏమిటి... ఒడలు పులకరింప చేస్తుంది. 'క్యా భాయ్' అని ఒకరు.. 'ఏవోయ్' అని ఒకరు! స్నేహం దేవుళ్ల అనుమతితో జరగదు. అది హృదయాల దగ్గరితనంతో సంభవిస్తుంది. కళే మతం అనుకునే కళాకారులకు ఈ స్నేహం ఒక ఆరాధనగా ఉంటుంది. 'ప్యార్ కియా జాయ్' (ప్రేమించి చూడు)లో మెహమూద్, ఓం ప్రకాశ్‌ల కామెడీ విపరీతంగా పండింది. సినిమా పిచ్చోడైన మెహమూద్, తండ్రి ఓం ప్రకాశ్‌ను పెట్టుబడి పెట్టమని పీడించుకు తింటుంటాడు. చివరకు ఒకనాడు 'అసలేం తీస్తావో కథ చెప్పు' అని ఓం ప్రకాశ్ అంటే మెహమూద్ దడుచుకు చచ్చే హారర్ స్టోరీ చెబుతాడు. నవ్వూ, భయమూ ఏకకాలంలో కలిగే ఆ సన్నివేశంలో మెహమూద్ యాక్షన్ ఎంత ముఖ్యమో ఓం ప్రకాశ్ రియాక్షన్ అంతే ముఖ్యం. ఆ సన్నివేశం మెహమూద్‌కు ఆ సంవత్సరం బెస్ట్ కమెడియన్‌గా ఫిల్మ్‌ఫేర్ సంపాదించి పెడితే వేదిక మీద అవార్డ్ అందుకున్న మెహమూద్ కారు ఎక్కి ఆనందబాష్పాలతో నేరుగా ఓం ప్రకాశ్ ఇంటికి వెళ్లాడు. 'మనిద్దరం చేసిన దానికి నాకొక్కడికే అవార్డు ఏంటి? ఇది నీదీ నాదీ' అని పాదాల దగ్గర పెట్టాడు. స్నేహితులు ఇలాగే ఉంటారు. స్నేహారాధన తెలిసిన కళాకారులు ఇలాగే!కళ ఈ దేశంలో ఎప్పుడూ మతాన్ని గుర్తు చేయనివ్వలేదు. మతం మనిషికి మించింది కాదని చెబుతూనే వచ్చింది. ఒక హిందూ సితార్‌తో ఒక ముస్లిం తబలా జుగల్‌బందీ చేసింది. ఒక హిందూ గాత్రంతో ఒక ముస్లిం సారంగి వంత పాడింది. ఒక హిందూ నర్తనతో ఒక ముస్లిం షెహనాయి గంతులేసింది. 'మిమ్మల్ని అమెరికా పట్టుకెళతాం... హాయిగా సెటిల్ అవ్వండి' అని బిస్మిల్లా ఖాన్‌తో అంటే, 'తీసుకెళతారు నిజమే... నేను పుట్టిన ఈ కాశీ పురవీధులు, ఈ పవిత్ర గంగమ్మ ధార... వీటిని నాతో పాటు తేగలరా' అని జవాబు పలికాడు. ఈ జవాబే ఈ దేశ సిసలైన సంస్కృతి.సంతూర్ విద్వాంసుడు పండిట్ శివ్‌కుమార్ శర్మ మొన్నటి దినాన మరణిస్తే ఆయనతో సుదీర్ఘ స్నేహంలో ఉన్న, కలిసి వందలాది కచ్చేరీలు చేసిన తబలా మేస్ట్రో ఉస్తాద్ జకీర్ హుసేన్ ఆయన పార్థివ దేహానికి తన భుజం ఇచ్చాడు. దహన సంస్కారాలు మొదలయ్యాక అందరూ పక్కకు తొలగినా స్నేహితుణ్ణి విడిచి రాను మనసొప్పక పక్కనే ఒక్కడే చేతులు కట్టుకుని నిలుచున్నాడు. ఈ ఫొటో వైరల్‌గా మారితే... 'ఇది గదా ఈ దేశపు నిజమైన సంస్కారం' అని ఎందరో కళ్లు చెమరింప చేసుకున్నారు. కష్టపెట్టేవాటిని ప్రకృతి ఎక్కువ కాలం అనుమతించదు. వడగాడ్పులను, తుపాన్లను, భూ ప్రకంపనాలను, విలయాలను లిప్తపాటే అనుమతిస్తుంది. ద్వేషానికి, విద్వేషానికి కూడా అంతే తక్కువ స్థానం, సమయం ఇస్తుంది. ప్రేమ దాని శిశువు. స్నేహం దాని గారాల బిడ్డ. ఆ గారాల బిడ్డకు అది పాలు కుడుపుతూనే ఉంటుంది. ఈ దేశం ప్రేమ, స్నేహాలతో తప్పక వర్ధిల్లుతుంది.

# అభివృద్ధి పేరుతో భూ వ్యాపారమా?



'కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ' (కుడా) వరంగల్ నగర శివారును ఆనుకొని ఉన్న గ్రామాల్లోని రైతుల భూముల్లో గత మూడేళ్ల నుంచీ రహస్య సర్వే చేస్తోంది. మొదట్లోనే స్థానిక రైతాంగం 'మా భూముల్లో మా అనుమతి లేకుండా సర్వే చేయడం ఏమిటి?' అని అడ్డుకున్నారు. అడ్డుకున్న రైతులపై పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. 'కుడా' ప్రయత్నాలను ఆదిలోనే రైతులు అడ్డుకోవ డంతో ఒక అడుగు వెనక్కి వేసి సర్వేను ఆపుతున్నాం అని అధికారులు ప్రకటించారు. వరంగల్ చుట్టూరా అవుటర్ రింగురోడ్డును ఆనుకొని పచ్చని పంట భూములు ఉన్నాయి. అక్కడి నుంచే కొత్తిమీర, పుదీనా, వంకాయ ఇతర కూర గాయలు ఉదయం 3 గంటలకే వరంగల్ మార్కెట్‌కు చేరుకుంటాయి. హన్మకొండ, వరంగల్ సిటీ ప్రజలకు 90 శాతం కూరగాయలు సిటీ శివారు గ్రామాల రైతులు తీసుకొచ్చేటివే. కూరగాయలు, మార్కెట్ వ్యాపారంపై చిన్న, సన్నకారు పేద రైతులు వేలాదిగా ఆధారపడి ఉన్నారు. 'కుడా' అవుటర్ రింగ్‌రోడ్డును ఆనుకొని ఉన్న 27 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కోసం 21,510 ఎకరాల భూమిని సేకరించాలని సర్వే చేసింది. ఆ తర్వాత సర్వే నంబర్లతో సహా జీవో నం. 80(ఎ) విడుదలయింది. 27 గ్రామాల్లో 2 గ్రామాల రైతుల అభిప్రాయ సేకరణ జరగలేదు. ముందుగా అసైన్డ్ భూముల సర్వే చేశారు. ఇవి పడావ్ భూములు కావు. దశాబ్దాల కాలం నుండి రైతుల వద్ద సాగులో ఉన్న భూములే. తర్వాత రైతుల పట్టా భూముల్లో సర్వే చేశారు. మొత్తంగా తమ ప్రాజెక్ట్‌కు కావాల్సిన భూమి మొత్తాన్ని సేకరించారు. 27 గ్రామాల్లోని 21,510 ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి వ్యాపారం చేయబోతున్నారు. అందులో నుండి భూమి ఇచ్చిన రైతుకు 1200–1400 గజాల భూమిని ప్లాట్ల రూపంలో ఇస్తారు. వ్యవ సాయ భూమి ప్లాట్ల రూపంలోకి మారడం వల్ల... భూమి రేటు రెట్టింపు అవుతుంది. కాబట్టి మొత్తం 1400 గజాల్లో రైతుకు లాభం కోట్లల్లో వస్తుందని అధికారులు లెక్కలు చెబుతున్నారు. అంటే వేలాది ఎకరాల పంట భూముల్ని భారీగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయుడానికి ప్రభుత్వం పూనుకున్నదన్న మాట! మొన్న వరంగల్, పరకాల మీటింగ్‌లలో మంత్రి కేటీఆర్ ఇదే విషయాన్ని ప్రకటించారు. రైతుల భూమిని రైతుల అనుమతి లేకుండా గుంజు కొని ప్రభుత్వమే రియల్ భూవ్యాపారం అధికారికంగా చేస్తుందనేది ఇందువల్ల రూఢి అయింది. ల్యాండ్ పూలింగ్‌పై ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ముందుగా ఈ సందేహాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే. ల్యాండ్ పూలింగ్‌కు భూమి ఇచ్చిన రైతు భవిష్యత్ ఏమిటి? భూమిపై ఆధారపడి పంటలు పండిస్తూ బ్రతికే రైతును ప్రభుత్వమే భూమి లేని వాడిగా చేస్తోంది. కూలీగా మార్చివేస్తోంది. 21,510 ఎకరాలను ప్లాట్లుగా మార్చి పెద్ద ఎత్తున ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి... వచ్చిన ఆదాయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం అని స్పష్టమయింది.

భూ వ్యాపారమే లక్ష్యంగా పెట్టుకొని వరంగల్ నగర అభివృద్ధి అంటే ఎలా? వరంగల్ చుట్టూ ఎత్తయిన భవనాల నిర్మాణం జరిగేతేనే అభివృద్ధా? ఇందులో బడా కార్పొరేట్ సంస్థల ప్రయోజనం దాగి ఉంది. స్థానిక అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ల్యాండ్ పూలింగ్ వేగవంతం అవుతోంది. రైతుల ఆందోళనల ఫలితంగా 'కుడా' చైర్మన్ ల్యాండ్ పూలింగ్‌ను నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనలో కూడా స్పష్టత లేదు. ల్యాండ్ పూలింగ్ కోసం తెచ్చిన జీఓను వెంటనే రద్దు చేయాలి. రైతాంగానికి ప్రజలందరూ అండగా నిలబడాలి.

# చరిత్ర వింతల్లో ఇదొకటి!



ఫిలిప్పీన్స్ అధ్యక్షుడిగా 'బాంగ్‌బాంగ్' మార్కోస్ ఎన్నికవడం మామూలుగానైతే పెద్ద విశేషం కాదు. కానీ ఆయన ఆ దేశపు నియంత, అత్యంత క్రూరమైన పాలకుడిగా పేరుమోసిన ఫెర్డినాండ్ మార్కోస్ కుమారుడు కావడం వల్ల అది పెద్ద విశేషం అయికూర్చుంది. మూడున్నర దశాబ్దాల క్రితం ఫిలిప్పీన్స్ ప్రజలను ఎన్నో రకాలుగా హింసించి, వేలాది మందిని జైళ్లలో పెట్టి, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ఫెర్డినాండ్ మార్కోస్ చివరకు ఎంతో సంపదతో దేశం వదిలి పారిపోయారు. సహజంగానే మార్కోస్ కుటుంబం పట్ల ఫిలిప్పీన్స్ ప్రజల్లో ద్వేషం, అనంగీకారం ఉంటుంది. కానీ మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ఆయన కుమారుడు అధ్యక్షుడిగా గెలవడం అనేది దిగ్భ్రమ కలిగించే వాస్తవం. ఏడాది క్రితం వరకూ మార్కోస్ పునఃపాలన ఊహించలేనిదీ, బహుశా ఊహకే అందనిదీ! అయితే 'బాంగ్‌బాంగ్' అనే ముద్దు పేరుతో ప్రసిద్ధులైన జూనియర్ మార్కోస్ దాదాపుగా అసాధ్యం అనుకున్న దానిని కళ్లెదుట సాక్షాత్కరింపజేశారు. ఆయన రాజకీయంగా ప్రజలకు ప్రియమైనవాడు కావడం అనేది ఒక ప్రత్యేకమైన అధ్యయనాంశం. ముప్పై ఆరేళ్లన్నది సుదీర్ఘమైన కాలం అని నాకు తెలుసు. ఫిలిప్పీన్స్ ప్రస్తుత జనాభాలో 70 శాతం మంది ప్రజలు 1986లో పుట్టే ఉండరు. ఆ ఏడాదికి ముందరి వరకు ఫిలిప్పీన్స్‌కి రెండు దశాబ్దాల పాటు అధ్యక్షుడిగా ఉన్న ఫెర్డినాండ్ మార్కోస్ అవినీతికీ, దోపిడీకీ, క్రూర త్వానికీ పేరు మోసిన పాలక నియంత. తన హయాంలోని ఇరవై ఏళ్లలో 14 ఏళ్లు సైనిక పాలనతోనే దేశాన్ని దడ పుట్టించేలా నడిపించాడు. ఇంత సుదీర్ఘకాలం తర్వాతే అయినప్పటికీ మళ్లీ ఇప్పుడు ఆ తండ్రి కుమారుడే భారీ మెజారిటీతో ఫిలిప్పీన్స్ ఎన్నికల్లో విజయం సాధించి, ఆ ద్వీప సమూహానికి కొత్త అధ్యక్షుడవడం చూసి నేను ఒక గొప్ప దిగ్భ్రమతో నిర్ఘాంతపోతున్నాను. చరిత్ర వింతల్లో ఇదొకటి అనుకోవాలి. ఏడాది క్రితం వరకూ మార్కోస్ పునఃపాలన ఊహించ లేనిదీ, బహుశా ఊహకే అందనిదీ. అయితే 'బాంగ్‌బాంగ్' అనే ముద్దు పేరుతో ప్రసిద్ధులైన జూనియర్ మార్కోస్ దాదాపుగా అసాధ్యం అనుకున్న దానిని కళ్లెదుట సాక్షాత్కరింపజేశారు. మొదట నేను 1986కి తిరిగి వెళ్లి, అక్కడి నుంచి ముందు కొస్తాను. నాలుగోసారి పదవిలో కొనసాగేందుకు మార్కోస్, అతడి ప్రత్యర్థిగా బరిలోకి దిగిన కొరజాన్ అక్వినో ఒకరితో ఒకరు తలపడుతున్న అధ్యక్ష ఎన్నికల సమయం అది. కొరజాన్ ప్రియనామం 'కోరీ'. అప్పటికి మూడేళ్ల క్రితం కోరీ భర్త బెనిగ్నో... మార్కోస్‌ను ఎదుర్కొనేందుకు ప్రవాసం నుంచి ఫిలిప్పీన్స్‌లో దిగీ దిగగానే మనీలా విమానాశ్రయంలో రన్‌వే మీదే హత్యకు గురయ్యారు. భర్త వదిలిపెట్టి వెళ్లిన సవాలును కోరీ స్వీకరించి ఎన్నికల్లో నిలబడ్డారు. కోరీకి ప్రజాదరణ ఉన్నప్పటికీ భారీగా రిగ్గింగ్ జరిగి, మార్కోస్‌కు అనుకూలంగా మోసపూరితమైన ఫలితాలు వచ్చాయి. కొన్ని గంటల్లోనే ఫిలిప్పీన్స్ బద్ధలైంది. మార్కోస్‌కు వ్యతిరేకంగా లక్షలాది మంది వీధుల్లోకి వచ్చారు. 'కార్డినల్ సిన్'గా ప్రసిద్ధులైన జైమ్ సిన్ ఆ ప్రజా నిరసనలకు నాయకత్వం వహించారు. మార్కోస్ రక్షణ మంత్రి, సైన్యాధినేత కూడా మార్కోస్‌ని విడిచి పెట్టారు. నాటి ప్రజా విప్లవం 'పీపుల్స్ పవర్'గా గుర్తింపు పొందింది. ఉరుములా ఉరిమి, పిడుగులా దేశాన్ని దద్దరిల్లించిన తిరుగుబాటు అది. ఫిలిప్పీన్స్‌లో ఏం జరగబోతున్నదోనని ప్రపంచం మూడు రోజుల పాటు ఊపిరి తీసుకోవడం కూడా మాని ఆతురుతతో ఎదురు చూస్తూ ఉండిపోయింది. ఫిబ్రవరి 26న మార్కోస్ దేశం విడిచి, హవాయి పారిపోయి అక్కడ తల దాచుకున్నారు. ఆ కుటుంబం హవాయికి ఏమేం తీసుకెళ్లిందో, ఫిలిప్పీన్స్‌లో ఏమేం వదిలి వెళ్లిందో చూడండి. 22 చెక్క పెట్టెలు, 12 సూట్‌కేసులు, లెక్కలేనన్ని భోషాణాలతో వారు హవాయి వెళ్లినట్లు 23 పేజీల యు.ఎస్. కస్టమ్స్ రికార్డుల్లో నమోదై ఉంది. దుస్తులతో నిండిన 67 అరలు, 413 రకాల బంగారు ఆభరణాలు, అమూల్యమైన రాళ్లను పొదిగిన 70 జతల చెవి దద్దులు ఆ పెట్టెల్లో ఉన్నాయి. ఇంకా.. 'మా 24వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నా భర్తకు..' అని రాసి ఉన్న 24 బంగారు ఇటుకలు, 717 మిలియన్ డాలర్ల నగదు, ప్యాంపర్స్ డైపర్ ప్యాకెట్‌లలో దాచిన 4 మిలియన్ల డాలర్ల విలువైన రత్నాలు, 65 సీకో, కార్టియర్ వాచీలుబీ యు.ఎస్., స్విట్జర్లాండ్, కేమాన్ దీవులలోని బ్యాంకు ఖాతాలలో జమ చేసిన 124 మిలియన్ డాలర్ల నగదు తాలూకు రసీదులు ఉన్నాయి. ఇక వదిలేసి వెళ్లినవి... భార్య ఇమెల్డా మార్కోస్‌కు చెందిన 3,000 జతల బూట్లు, మింక్ జంతువు చర్మంతో అల్లిన 15 ఖరీదైన కోట్లు, అత్యాధునికమైన 508 గౌన్లు.. ఒక్కసారైనా తీసి వాడని ఇవన్నీ కూడా మలాకాన్యాంగ్ ప్యాలెస్‌లో 'బెర్గ్‌డోర్ఫ్ గుడ్‌మ్యాన్' డిపార్ట్‌మెంట్ స్టోర్ లేబుళ్లతో సహా ఉండిపోయాయి. 1965 నుండి 1986 వరకు మార్కోస్ అధ్యక్షుడిగా ఉన్న 20 ఏళ్ల కాలంలో 70,000 మంది జైలు పాలయ్యారనీ, 34,000 మంది చిత్రహింసలకు గురయ్యారనీ, 3,240 మంది హతులయ్యారనీ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది. ఫిలిప్పీన్స్‌లోని పరిశోధనాత్మక వార్తాపత్రిక 'బులాత్లాట్' వార్తాపత్రిక 1,20,000 మందిని నిర్బంధించారని పేర్కొంది. మార్కోస్ 1989లో మరణించారు. ఇమెల్డా (92) ప్రస్తుతం జీవించి ఉన్నారు.మొత్తం 10 బిలియన్ డాలర్ల అక్రమ సంపాదనకు సంబంధించిన పలు నేరారోపణలు ఆమెపై ఉన్నాయని బి.బి.సి. నివేదించిం ది. మార్కోస్ వెనుక ఇంత చరిత్ర ఉన్నప్పుడు 1980లు, 90ల కాలంలో ఆయనపై, ఆయన కుటుంబంపై ఫిలిప్పీన్స్ ప్రజల్లో ద్వేషం, అనంగీకారం ఉండటంలో ఆశ్చర్యం ఏముంది? అయితే ఈ రోజున ఆయన పేరున్న ఆయన తనయుడు రాజకీయంగా ప్రజలకు ప్రియమైనవాడు అయ్యారు. అదెలా జరిగింది?చాలామంది అడిగే ప్రశ్న, చాలాకాలంగా చర్చనీయాంశమైన ప్రశ్న. ఇందుకు నేను... తొందరపాటు, సంకోచం, అసంపూర్ణతలతో కూడిన మూడు సమాధానాలను సూచిస్తాను. మొదటిది – మార్కోస్ దశాబ్దాల నిరంకుశత్వ పాలనలో సైతం ఆయనకు వెన్నుగా ఉన్న ఇలోకోస్ నార్టే ప్రావిన్సు నేటికీ ఆ కుటుంబానికి పెట్టని కోటలా ఉంది. కాబట్టి ఆయన తనయుడు బాంగ్‌బాంగ్ మార్కోస్‌కు కూడా ఆ ప్రావిన్స్ ఎల్లప్పుడూ ఒక స్థావరంలా ఉంటుంది. అక్కడి నుంచి పని మొదలుపెట్టడం ఆయనకు సులభమైంది. రెండవది.. సోషల్ మీడియా, పూర్తి తప్పుడు సమాచారం గతాన్ని అక్షరాలా రూపు మాపేశాయి.'స్టాటిస్టా' సర్వే ప్రకారం రోజూ కేవలం రెండు గంటలు మాత్రమే సోషల్ నెట్‌వర్క్‌లో ఉంటున్న బ్రిటన్ ప్రజానీకంతో పోలిస్తే ఫిలిప్పీన్ ప్రజలు అంతకు రెండింతలుగా నాలుగు గంటల పాటు సోషల్ మీడియాలోనే గడుపుతున్నారు. తత్ఫలితంగా మార్కోస్ నిరంకుశత్వం, దౌర్జన్యం, అవినీతి – అన్నీ నకిలీ కథనాలుగా పరి గణన పొందడానికి వీలైంది. అంతేనా, ఆయన నియంతృత్వానికి 'స్వర్ణయుగం' అనే పేరు కూడా సోషల్ మీడియాలో వచ్చేసింది. ఈ పునర్లిఖిత చరిత్రలో మార్కోస్ క్రూరపాలన వర్ణమయమైన ఆకర్షణగా కూడా మారింది. మూడవది – బాంగ్‌బాంగ్‌తో ఈ ఎన్నికల్లో కలిసి ఉపాధ్య క్షురాలిగా పోటీచేసిన అభ్యర్థి.. గద్దె దిగి వెళుతున్న అధ్యక్షుడు డ్యూటర్టే కుమార్తె సారా డ్యూటెర్టే కార్పియో. ఆమె వెనుక ఆమె తండ్రి ప్రజాదరణ ఉంది. అంటే పారంపర్యం పనిచేస్తోందని! ఇండియాతో ఫిలిప్పీన్స్‌కి ఏమైనా కాస్త పోలికను వెదకితే అది.. 1977–1979 మధ్యకాలంలో ఇందిరాగాంధీ ఉత్థాన పతనాల దశ కావచ్చు.బ్రిటన్ లోనూ ఇలాంటిదే జరిగింది. అయితే ఇందుకు విరుద్ధంగా జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ గెలిచిన తర్వాత జరిగిన ఎన్నికల్లో చర్చిల్ ఓడిపోయారు. కానీ మార్కోస్ వీరోచిత, విస్మయగాథ ప్రత్యేకమైనది. దీన్నుంచి మనం గ్రహించగలిగింది ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీని పక్కన పెట్టేయడానికి వీల్లేదని! చెప్పలేం.. మరొక గాంధీ ప్రధాని అవొచ్చు. శ్రీలంకలో రాజపక్సేలు ఎప్పటికైనా మళ్లీ పుంజుకోవచ్చు!

## రావినూతల గ్రామంలో శుభకార్యాల్లో పాల్గొని, పలు కుటుంబాలను పరామర్శించిన జెడ్పీ చైర్మన్



బోనకల్, మే 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పర్యటించి మొదటిగా మాజీ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భానోత్ కృష్ణ కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం 11వ వార్డు మెంబర్ భానోత్ బేబీ భర్త నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా వారిని పరామర్శించారు. అదేవిధంగా గా గుండగాని కేశవులు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ , ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడవత్ సైదా, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బంధం తిరుపతిరావు, షేక్ సైదా, నరసింహారావు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కపిలవాయి జగన్ మోహన్ రావు భరణిల వివాహ మహోత్సవం



మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు భరణి వివాహ మహోత్సవ సందర్భంగా ఈరోజు శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిర్ నూతన పాలకవర్గ సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం కర్లపూడి వాసు సూర్యప్రకాష్ రావు వేమూరి సునీల్ కోమటి డి శ్రీనివాస రావు బండారు వెంకట్ నారాయణ మహంకాళి తిలక్ ఈ ఈ కార్యక్రమానికి హాజరైనారు.

## మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 16 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు – మన బడి' కార్యక్రమంలో భాగంగా రంగరెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పునరుద్ధరణ కార్యక్రమ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రాయపోల్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి రాయపోల్ గ్రామం అభివృద్ధి కావడం ఎంతో సంతోషంగా ఉందని ఎస్సీ కాలనీ కి 25 లక్షలు మంజూరు కావడం జరిగింది సిసి రోడ్లకు తొమ్మిది లక్షలు అండర్ డ్రైనేజీ మొత్తం ఒక కొటి 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పథంలో ముందుకు వెళు తుందని సర్పంచ్ బల్వంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, జెడ్పిటిసి భూపతి గలమైపాల్, ఉప సర్పంచ్ అర్చన బాలరాజ్,1 ఎంపిటిసి శ్రీశైలం, 2గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి, భరత్ రెడ్డి, ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రాంరెడ్డి, దండుమైలారం సింగిల్విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,ఎంపీడీవో కాంతి కిరణ్, ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఆర్ ఐ కృష్ణ, కో ఆప్షన్ నెంబర్ షరీఫ్, వార్డ్ మెంబర్స్, టిఆర్ఎస్ నాయకులు బాలు. సి హెచ్ నరసింహ, బాలు, శేఖర్ గౌడ్, గ్రామ పెద్దలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజాపాలన : నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్. ఇటీవల హైదరాబాద్ సరూర్ నగర్ లో పరువు హత్యకు గురైన నాగరాజు కుటుంబాన్ని వికారాబాద్ నియోజకవర్గం మర్పల్లిలో మాజీ మంత్రి ఎ. చంద్ర శేఖర్ తో కలసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి అన్ని విధాలుగాఅండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సదానంద రెడ్డి , రమేశ్కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల ప్రదానం అభినందనీయం: చితారు నాగేశ్వరావు, గొండేల ముత్తయ్య



మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర బంజారా కాలనీలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర కల్యాణ మండపం లో జరిగిన శ్రీ రామభక్త సీతయ్య కళా పరిషత్ ఆధ్వర్యంలో కోవిడ్ –19 కోవిడ్ వారియర్స్ గా స్థానిక మధిర మున్సిపల్ సిబ్బందికి మరియు మధిర ప్రభుత్వహాస్పిటల్ సిబ్బందికి పిహెచ్సి మాటూరు పేట పిహెచ్సి దెందుకూరు వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది కి ప్రముఖులు మరియు నిర్వహణ కమిటీ ఐన పుతుంబాక బాబ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ చితారు నాగేశ్వరావు ప్రముఖ వ్యాపార వేత్త గుండెల ముత్తయ్య కళ్యాణ్ మండపం నిర్వహణ కమిటీ పెద్దలు కటకం నర్సింహా రావు నాగిరెడ్డి విశ్రాంత ఎంపీడీఓ సామాజిక సేవకులు మాధవరపు నాగేశ్వరరావు చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు కురిచేటి సత్య నారాయణ సంస్థ సభ్యులు మరోని భాయ్ సోని దినకరణ్ యుగ్మలీ డైరెక్టర్ నీలమేఘశ్యామ్ చేతులు మీదుగా ప్రతి ఒక్కరికి శాలువా సేవా రత్నం పేరుతో ప్రశంసా పత్రం షీల్డ్ బహుకరించి ఘనంగా సత్కరించారు. ఇలాంటి సేవలు గుర్తించి మమ్ములను అవార్డుకు ఎంపిక చేసి ఘనంగా అవార్డులు ప్రధాన ము చేసిన సంస్థ నిర్వాహకులకు అవార్డు గ్రహీతలు అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ నుండి డా. శశి ధర్ ఆయుష్ డాక్టర్ పాతూరు శ్రీనివాస్ రావు పిహెచ్ఎన్ గోళీ రమ దేవి హెచ్ఇఒ లు గోవింద్ సెరత్ ఆరోగ్య పరి వేక్ష కులు వి భాస్కర్ రావు ఆర్ సుబ్బలక్ష్మి మరియ రాణి బి కౌ సల్యా లంకా కొండయ్య ఎఎన్ఎమ్ లు ఇతర పారా మెడికల్ సిబ్బంది తో పాటు మున్సిపల్ సిబ్బంది మేస్త్రి నాగేంద్ర ఉద్ధ%శీ%డు మొదలగు వారు వివిధ ప్రాంతాలు నుండి వచ్చిన విశిష్ట కళాకారులు పాల్గొన్నారు. ముందు గా కార్యక్రమం నాకు హాజరు ఐన ప్రజా ప్రతి నిధులు ను ఘనంగా సన్మానం చేసి నారు. అదే విధంగా సంస్థ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి పెద్ద లు చేతులు మీద గా సావనీర్ బుక్ లెట్ ఆవిష్కరణ చేసి నారు అనంతరం సంస్థ కళా కారులు చే వివిధ సాంస్కృతిక కార్యక్రమం లు జరిగినవి.

# ముఖ్యమంత్రి గారు మాపై దయ చూపండి

**పలు కారణాలతో తొలగించబడిన హొంగార్డులు**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):చిన్న చిన్న కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించబడిన తమపై దయ చూపాలని హొంగార్డులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం బంజారాహిల్స్లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలంటూ వినతి పత్రం అందజేశారు. అనంతరం సోమాజిగూడ లో వారుమీడియాతో మాట్లాడుతూ పోలీస్ శాఖ నే దైవంగా భావించి సేవలందించిన తమను ఉన్నత అధికారులు చిన్నపాటి కారణాలను చూపిస్తూ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తమను తిరిగి విధుల్లో తీసుకోవాలంటూ పోలీసు ఉన్నతాధికారులు మంత్రులు ప్రజా ప్రతినిధులు కలిసి విన్నవించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని కన్నీరు పెట్టుకున్నారు. మాలో కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ఆదేశాలు జారీ చేసిన పోలీస్ ఉన్నతాధికారులు పెడచెవిన పెడుతూ వస్తున్నారని అన్నారు. ఎప్పటికైనా తమకు న్యాయం జరుగుతుందని చెప్పులరిగేలా తిరుగుతున్న పట్టించుకోవడం లేదంటూ విచారం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తమ కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ వేడుకున్నారు.

## బుద్ధ పౌర్ణమి తో సత్య ధమ్మ సందేశ్ యాత్ర ముగింపు: గురు తోటపల్లి భుమన్న మహారాజ్



మంచిర్యాల టౌన్, మే 16, ప్రజాపాలన : సత్య ధమ్మ సందేశ్ యాత్ర ముగింపు సంబరాలు, సత్య ధమ్మ సందేశ్ యాత్ర బహుజన తాత్విక భావనలను సబ్బండ వర్ణాల ప్రజలకు ప్రవచన రూపంలో అవగాహన కల్పించడం కొరకు సత్య ధర్మ సంస్థాపకులు బహుజన తాత్విక భక్తి ఉద్యమకారులు గురు తోటపల్లి భూమన్న సత్య ధమ్మ సందేశ్ యాత్రను బుద్ధ పౌర్ణమి సోమవారం తో పది రోజుల యాత్ర పూర్తిచేసుకొని జిల్లాకు వచ్చిన సంద్భంగా పాత మంచిర్యాల నుండి స్థానిక ఐ బి చౌరస్తా వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్ర ముగించారు . ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సిద్దాంతాన్ని, బహుజన తత్వాన్ని ప్రజలకు ప్రవచన రూపంలో అవగాహన కల్పిస్తూ యాత్ర చేపట్టిన ట్లు తెలిపారు. ఈ యాత్ర ను ఆదరించిన మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలలో ఈ కార్యక్రమాన్ని బహుజన ప్రజలు ఆహ్వానించి ఆదరించి విజయవంతం చేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ మహారాజ్, జిల్లపెల్లి వెంకటేష్ ఎస్. సి.,ఎస్.టి మానిటరింగ్ కమిటీ సభ్యులు, గోడిసెల దశరథం, కాదశి రవీందర్, రామగిరి శ్రీపతి, అట్కపురం రాజలింగు, ప్రేమ్ రావు, బి యస్ ఎన్ ఎల్ లింగన్న, జి.నారాయణ, ఉపరపు బుచ్చన్న, కొసిని శంకర్, వంగూరి కేనాడి, ఆరుముల్ల రాజు, మద్దిల భవానీ, పార్వతి సత్యనారాయణ, ఎం.ఎ సలీం, వెంకట్ రెడ్డి , మెరుగు నరేందర్, చాపిడి సందీప్, గొట్టె సురేందర్, కామెర గణేష్, దేవరపల్లి మధుబాబు, దుర్గం పోషం, పత్తిరామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతులు

**వరిదాన్యం తో మండల కేంద్రం లో రాస్తారోకో**

**తూకంలో మ్మోసానికి పాల్పడిన వారిపై చర్యలకు డిమాండ్**



జన్నారం రూరల్, మే 16, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల దాన్యం కొనుగోలు నిర్వాహకులు చేస్తున్న కేంద్రలపై రైతులు కన్ను ఎర్ర చేశారు, కొనుగోలు కేంద్రలలో రైతులు నుంచి అదనంగా దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని తపాలపూర్ చెక్ పోస్ట్ వద్ద తపాలపూర్ మహమ్మదాబాద్ రోటిగూడ తిమ్మాపూర్ గ్రామాల రైతులు సోమవారం రస్తారోక చేశారు, రెండు గంటల పాటు వరి దాన్యంతో రోడ్డు పై బైటహించి నిరసన తెలిపారు, రస్తారోకతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి, ఈ సమాచారం తెలుసుకున్న జన్నారం తహసీల్దార్ కిషన్, స్థానిక ఎస్ఐ సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చచేప్పారు, రైతులు న్యాయం జరిగే వరకు రస్తారోక విరమించేదిలేదని తెలిపారు, తహసీల్దార్ ఎక్కువ కొనుగోలు రెండు కిలోల నుంచి ఐదు కిలోల వరకు తూకం వేస్తే చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇవ్వడంతో రైతులు రస్తారోక విరమించారు,ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి తపాలపూర్ గ్రామంలో పర్యటించారు, వరి దాన్యం కేంద్రలలో నాలుపై కిలోల కంటే ఎక్కువ తూకం వేస్తే చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు, ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ చింతగూడ వ్యవసాయ సహకార సంఘం పరిదిలో కొనుగోలు కేంద్రాలు రైతులను మ్మోసం చేస్తూ ఒక్కో బస్తాకు రెండు నుండి ఐదు కిలోల వరకు వరి దాన్యం తూకంలో ఎక్కువగా తీసుకుంటున్నారని అరోపించ్చారు, ఈ కార్యక్రమంలో మండల తాహసిల్థార్ కిషన్, స్థానిక ఎస్ఐ సతీష్, సహకార సంఘం వైస్ చైర్మన్ విజయ దర్మా, సిఇఓ డైరెక్టర్, రైతులు, పాల్గొన్నారు.

## యాదన్నా చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన:: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వికారాబాద్ ఎమ్మెల్యే తో పాటు కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు తదితరులు ఉన్నారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నూతన కమిటీ



మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి :మున్సిపాలిటీ పరిధిలో సోమవారంనాడు సేవాసమితి అధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా జరిగిందినూతనంగా ఎన్నికైన కమిటీ మధిర సేవ సమితి ఆధ్వర్యంలో లో రాబోయే రోజుల్లో అనే కార్యక్రమం మొదలు పెడతామని వారు తెలిపారు అదేవిధంగా లోగడ మా ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలు వివరాలు5000 వేల మంది కి మస్కులు, శనిటైజర్లు,1500 మందికి నిత్యావసర సరుకులు, పర్యావరణ పరరక్షణకై 5000మందికి సంచులు పంపిణీ చేయటం,500మందికి గొడుగులు పంపిణీ, 500 మందికి చీరలు పంపిణీ, పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించ టం జరిగినది. ఆరోగ్యం బాగోలేని రోగులకు దాతల సహకారం తో ఆర్థిక సహాయం చేయడం జరిగినది. గత సంవత్సర దాతల సహకారంతో 8 లక్షల రూపాయలు విలువ గల పేదలకు పంపిణీ చేయడం జరిగినది. సహక రించిన దాతలకు కృతజ్ఞతలు. ఈ రోజు మధిర లోనిపల్ల పోతు ప్రసాదరావు గృహం లో నూతన కమిటీ ని ఎన్ను కోవడం జరిగినది. మధిర సేవా సమితి నూతన కమిటీ అధ్యక్షులు –పల్ల పోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులు– కోమటీడి శ్రీనివాసరావు, సెక్రటరి– మిరియాల కాశీ విశ్వేశ్వర రావు,కోశాధికారి –యర్రా లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీ– వందనపు శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ– జంగా నరసింహా రెడ్డి, పబ్లిక్ రిలేషన్ చైర్మన్– షేక్ జహంగీర్, గౌరవ సభ్యులు– కోమటి సుధాకర్ రావు, ముఖ్య సలహాదారులు బసవరాజు వాసుదేవరావు న్యాయవాది.

## కాజీపురంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమం



మధిర రూరల్ మే 16 ప్రజా పాలన ప్రతినిధి ఆదివారం రాత్రిమధిర మండలం కాజీపురంలో జమాత్ ఏ ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జమాత్ ఏ ఇస్లామి హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మత సామరస్యాన్ని పాటిస్తే భిన్నత్వంలో ఏకత్వం సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, వైఎస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ కేకేడి దొంతమాలమార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, డాక్టర్ కోట రాంబాబు,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావుసూరి,పట్టణ అధ్యక్షుడు వనమా కిరణ్,సీపీఎం మండల కార్యదర్శి మంద సైదులు,సీపీఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవి,నిర్వాహకులు జమీర్, మీరఖాన్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఏరోనాటిక్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కర్నాటి కావ్య




బోనకల్, మే 16 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణాతో పాటు ఖమ్మం జిల్లా బోనకల్ మండల కీర్తిని యూనివర్సిటీ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపిన తెలుగుతేజం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు కుమార్తె కర్నాటి కావ్య అమెరికాలోనీ ఫ్లోరిడాలో గల ఎంబ్రీ రైడీల్ ఏరోనాటికల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఏరోనాటిక్స్ విభాగంలో విద్యను అభ్యసిస్తున్నది. మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఏరోనాటిక్స్ విభాగంలో కావ్య యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించింది. యూనివర్సిటీ మొదటి ర్యాంక్ సాధించిన కావ్యకు ఎంబ్రీ రైడీల్ ఏరోనాటికల్ యూనివర్సిటీ పరిశోధకులు చేతుల మీదుగా అవార్డ్ ప్రధానోత్సవం చేస్తూ కావ్యకు యూనివర్శిటీలో గల డిస్ ప్లే పై శుభాకాంక్షలు తెలిపుతు అభినందించారు.

## జిల్లా కలెక్టర్ నిఖిలకు బంగినపల్లి మామిడి కాయలు పంపిన టిఎస్ఆర్టీసి చైర్మన్ సజ్జనార్

**డివిజనల్ మేనేజర్ జ్యోతి, డిపో మేనేజర్ మహేష్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : టిఎస్ఆర్టిసి చైర్మన్ అండ్ ఎండి సజ్జనార్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిలకు బంగినపల్లి మామిడి కాయలను పంపించారని డివిజన్ మేనేజర్ జ్యోతి డిపో మేనేజర్ మహేష్ కుమార్ లు సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ ఎండి సజ్జనార్ పంపిన బంగినపల్లి మామిడి కాయలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల కు అందజేశామని పేర్కొన్నారు.

## లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



ఇబ్రహీంపట్నం మార్చి 16 ప్రజా పాలన ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రము లో నివ్స్ హాస్పిటల్ లో యజమాన్యం డాక్టర్ రామరాజు, మాట్లాడుతూ ఆర్థోపెటిక్ స్కానింగ్ బీపీ షుగర్ ఉన్న వారికి వైద్య అ%శీ%దే విధంగా ఈ రోజు క్యాంప్ నిర్వహించడం జరిగింది వివిధ గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు దాదాపు 162 మందికి పైగా వైద్యం అందించి వారికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అదే విధంగా మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు ఇలాంటివి ఉన్నవారికి స్కానింగ్ తీయించి 85 మందికి ఉచితంగా మందులు అందించడం జరిగింది. కొంతమందికి ఎమ్ ఆర్ ఐ చేయించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ దినేష్, డాక్టర్ అభిలాష్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఆర్గనైజింగ్ కాళ్ల భాషా, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |


## సిఐటియు అద్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**




మంచిర్యాల టౌన్, మే 16, ప్రజాపాలన : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏ ఒ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్సి తరహా వేతనాలు ఇస్తామని హుజురాబాద్ ఎలక్షన్ సందర్భంగా హామీ ఇచ్చారని పేర్కొన్నారు., కాని ఇప్పటి వరకు ఇవ్వకపోగా ప్రస్తుతం ఇస్తున్న చాలి చాలని వేతనాలు కూడా మూడు నెలలు గడిచినా ఇవ్వ లేదని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల కార్మికులు పస్తులు ఉండే దుస్థితి తలెత్తిందని, ప్రభుత్వం అందించే అలవెన్స్ సమయానికి అందించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న వేతనాన్ని వెంటనే చెల్లించాలని లేని యెడల పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు రాజలింగు,అధ్యక్షులు సాయి కృష్ణ,లచ్చన్న, బాణయ్య, సత్తయ్య, సుజిత్, శంకరయ్య, భూమయ్య, నర్సయ్య, బాణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మధిర సొసైటీలో విత్తనాల పంపిణీ



మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు సొసైటీ కార్యాలయంలో ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సొసైటీ లో ఏర్పాటుచేసిన వ్యవసాయ సంబంధించిన విత్తనాలు సొసైటీ అధ్యక్షుడు బి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ రైతులకు సబ్సిడీపై రైతులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ఈఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండే రైతుల కోసం అనేక రకాల రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా రైతులకు సంబంధించిన సబ్సిడీ ఎరువుల తో సహా కరెంటు ఉచిత కరెంటు ఇస్తూ దేశంలోనే నెంబర్ వన్ కేసీఆర్ ప్రభుత్వాన్ని వారు తెలిపారు మధిర సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జీలుగులు, జనుములు, పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీ లో రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబంధు చైర్మన్ వేణు ను టిఆర్ఎస్ల మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నరేందర్ రెడ్డి బి.వి.ఆర్ పలువురు రైతులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ప్రజల సమస్యలను పరిష్కరించండి



వైరా,మే 16 ప్రజా పాలన ప్రతినిధి: మున్సిపాలిటీలో పేరుకు పోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షురాలు మచ్చా మణి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఐద్వా ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీలో నిర్వహించిన సర్వేలో ప్రజలు వెలిబుచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వైరా మున్సిపాలిటీ కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో ఏఈ అనితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో అంతర్గత డ్రైనేజీలను నిర్మించాలని, ప్రతిరోజూ త్రాగునీరు సరపరా చేయాలని, వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని, అభయ హస్తం నగదును వాపస్ ఇవ్వాలని, డ్వాక్రా గ్రూపులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు చావా కళావతి, బందెల అమృతమ్మ, గనమనేని విజయ, తోట పద్మ, కుదురుపాక నాగమణి, దేవళ్ళ సుజాత, వేముల భూలక్ష్మి, , రాచబండి విజయ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గోరేటి వెంకన్న, కమల్ రాజుఅంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



మధిర మే 16 ప్రజా పాలన ప్రతినిధి :అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కోరారు సోమవారం మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో జై భీమ్ యూత్ ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు లభించి రాజ్యాధికారాన్ని సాధించుకున్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎక్కడలేని విధంగా అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కొక్క దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని వారు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవి కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్యదైవం అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ద్వారానే అనేకమంది దళితులు గిరిజనులు బలహీన వర్గాలకు రాజకీయంగా అభివృద్ధి సాధించారని ఆయన గుర్తుచేశారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టిఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, టిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాంగా నర్సిరెడ్డి నల్లపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి బాలికల వసతి గృహాన్ని సందర్శించిన షెడ్యూల్డ్ కులాల అధికారి



లక్షెటిపేట , మే 16, ప్రజా పాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా లక్షెటిపేట పట్టణంలోని ఎస్సి బాలికల వసతి గృహం ను సోమవారం షెడ్యూల్ కులాల జిల్లా అధికారి రవీందర్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ నెల 23న జరుగనున్న పదవ తరగతి పరీక్షల గురించి విద్యార్థులకు ఎలా చదవాలో చదివిన వాటిని ఎలా గుర్తుపెట్టుకోవాలి అనే విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే హాస్టల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కె,సుజాత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వివిధ సమస్యలపై 170 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సమస్యలకు ఆప్షన్స్ రాలేదని వచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్ రెవిన్యూ డివిజన్ అధికారులు విజయ కుమారి, అశోక్ కుమార్,ల్యాండ్ సర్వే ఏడి రాంరెడ్డి, ఏఓ హరిత అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై బండి సంజయ్ కి మండల బిజెపి నాయకులు వినతి పత్రం




బోనకల్, మే 16 ప్రజా పాలన ప్రతినిధి: బీజేపీ తెలగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ అత్కూర్ గ్రామంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు కుమారుల పంచల వేడుకకు విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లాల పునర్విభజన జరిగిన తరువాత అటెండర్ నుంచి ఆఫీసర్ స్థాయి వరకు ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ విషయం పై సంబంధిత శాఖలో ఉద్యోగులు లేక పాలన కుంటుబడిందని, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో రావడంలేదని బీజేపీ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత పాత పెంక్షన్ విధానాన్ని కొనసాగించాలని 15 రోజులోనే అందవాల్సిన బెనిఫిట్స్ అందేలా చూడాలని మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికి, పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవి, జిల్లా కార్యవర్గ నాయకులు ఏనుగు సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆవిష్కరణ



మధిర రూరల్ మే16 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో సోమవారం నాడు అఖిలపక్షం అధికారపక్షం పార్టీ అన్ని పార్టీలు కలిసి మహాదేవపురం గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న .కెకెడి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కిషోర్ కుపుష్ప గుచ్ఛంఇచ్చి అభినందనలు తెలియ జేసిన మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిని కార్యక్రమంలో మహాదేవపురం ఊరు పెద్దలు జైభిమ్ యూత్ పాల్గొన్నారుమధిర మండలం మహాదేవపురం గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మహాదేవపురంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న జడ్పీచైర్మన్ లింగాల కమలరాజు,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం,వైఎస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ దొంతమాల, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఎంపీపీ మొండెం లలిత,మొండితోక జయాకర్, సీపీఐ బెజవాడ రవి బాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్.తదితరులు.

## బ్రతుకుతెరువు కొరకు తాటిముంజలు అమ్ముతున్న గీత కార్మికుడు



మధిర రూరల్ మే 16 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మండలం సోమవారం నాడుతొండపాడు గ్రామానికి చెందిన చేబ్రోలు నాగరాజు అనే గీత కార్మికుడు మూడు ఎకరాల భూమి వ్యవసాయం చేస్తూ గిట్టుబాటు ధర లేక అప్పులు పాలు అయ్యారని తాటి చెట్టు నుండి తీసిన కళ్ళు ను ఎవరు తాగక పోగా ఒక గీత కార్మికుడు ప్రతిరోజు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గీత కార్మికులకు ప్రభుత్వం గీత కార్మికుల సొసైటీ ద్వారా ఆర్థిక సాయం అందించాలని తాటి చెట్లు ఎక్కుటకు ఆధునికంగా వచ్చినటువంటి తాటి చెట్టు ఎక్కి యంత్రమును ప్రతి గీత కార్మికులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని మోహన్ జ్యోతి ప్రతినిధికి తెలియజేశారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

ఓరోజు పొద్దున్నే ఐదు గంటలకు లేచి మిద్దెమీద గల హోటల్ తలుపు తీశాను. తలుపు గొళ్లెం పెట్టి లేదు. ఏదో కీడు శంకించింది. తలుపు తీసి లోపలకు వెళ్లాను. హోటల్ అంతా కలియతిరిగాను. కొన్ని ప్లేట్లు, కొన్ని గిన్నెలు కనపడలేదు. రాత్రి అక్కడే పడుకునే వంటమనిషి, సప్లయర్ జాడ లేదు. మరోసారి కలియతిరిగాను. అర్థమైపోయింది. వాళ్లు గిన్నెలతో సహా తీసుకొని పారిపోయారు. అంతకు క్రితం రోజే ఏదేదో కావాలని అడ్వాన్స్ తీసుకున్నారు. పొద్దున్నే గోదుమపిండి, కూరగాయలు తీసుకురావడానికి ఇచ్చిన అడ్వాన్స్ కూడా పట్టుకొని పారిపోయారు. ఆరోజు మిత్రుడు చిలుకముక్కు నరహరి, నేను కలిసి అంట్లగిన్నెలు కడిగి హోటల్ నడిపాము. ఆ తర్వాత హోటల్ మూసివేయాల్సి వచ్చింది. అలా అకస్మాత్తుగా హోటల్ మూసివేయడంవల్ల చాలానే నష్టపోయాను.

ఇలా హోటల్‌తో అనేక అనుభవాలు సంపాదించుకున్నాను. గిరాకీ కస్టమర్లు ఎవరు ఎట్లా ప్రవర్తిస్తారో బాగా అర్థమైంది.

స్థానికుడైన బొల్లం సత్తెయ్య హోటల్ పోస్టాఫీస్‌కు ఎదురుగా ఉండేది. అది గుడిసె హోటల్. ఉదయం నాలుగు గంటలనుంచే తీసేవాడు. లుంగీ బన్నీమీద ఉండేవాడు. ఆ హోటల్‌లో చాయ్‌కే ప్రాధాన్యత. పూరీకూడా చేసేవాళ్లు. పూరీకి ఏదో పప్పు పల్చగా చేసేవాడు. అన్ని హోటళ్ళు తీయకముందు బొల్లం సత్తెయ్య హోటల్ గిరాకి ఉంటుంది. ఉదయం ఎనిమిది దాటగానే ఆయన గిరాకి పల్చబడుతుంది. దోస్తులు వచ్చి ఒక చాయ్ ఆర్డర్ ఇచ్చి బాతాకాని వేసేవారు. అలా అది స్నేహితుల హోటల్ కూడలి అయ్యింది. రకరకాల టిఫిన్లు, వంటలు చేయాలని బొల్లం సత్తెయ్యకు ఆలోచనే ఉండేది కాదు. బస్టాండ్ సమీపంలోని హోటల్‌లో రకరకాల టిఫిన్లు చేసేవారు. తెలంగాణ టిఫిన్లు కాకుండా, ఇడ్లీ, వడ, సాంబారు ఉడిపి హోటల్ వంటి భోజనమే తయారు చేసేవాళ్లం. తెలంగాణ వంటలు అంటే పూరి, బజ్జీలు, మిర్చీలు, పకోడి, తాలింపు వేసిన అటుకులు, కారంబూందీ మాత్రమే. మమ్మల్ని పాలించే 1969-70 లలో ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేసి కొత్త బ్రాంచీలు గ్రామ ప్రాంతాల్లో విస్తరించాలని పూనుకున్న క్రమంలో ధర్మపురిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క కొత్త బ్రాంచ్ ప్రారంభమైంది. అది భీమనాతి గంగారాం పట్వారీ ఇంట్లో కిరాయికి ఉండింది. అది అప్పుడే కట్టిన కొత్త ఇల్లు. అందులో అందరూ ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన ఉద్యోగులే. స్థానికుడైన ముజ్జు అనే అతనికి నైట్ వాచ్‌మన్ ఉద్యోగం మాత్రం దొరికింది. బ్యాంకు అటెండర్ కూడా జగిత్యాలనుంచి బదిలీపై వచ్చాడు. అతని పేరు బోగం మురళి. ధర్మపురి గోదావరి నదిలోంచి అవతలి ఒడ్డు నుండి కాశిపేట తదితర గ్రామాల నుండిపాలు పెరుగు, కూరగాయలు తెస్తుండే వాళ్లు. గోదావరి నదిలో రెగ్యులర్‌గా స్నానానికి వెళుతుండే వాళ్లం. నదిలో గంగమ్మ పూజలు, తర్పణలు, సంకల్పాలు చెప్పడం, మొదలైనవి సాగుతుండేవి. హోళి పండుగ నాడే ధర్మపురి లక్ష్మి నర్సింహస్వామి జాతర సాగుతుండేది.

***పేపర్ బిల్లు వసూళ్ల కష్టాలు:***

పేపర్ బిల్లు వసూళ్ల కోసం గ్రామాలకు వెళ్లాల్సి వచ్చేది. వారు డబ్బులు ఇవ్వకపోతే వడ్లు, ధాన్యం కొలిపించుకొని తెచ్చుకునే వాడిని. అలా మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు, సాగర్‌రావు, ఆగమరావు, ప్రభాకర్‌రావు, సత్యనారాయణ మొదలైనవాళ్లు తిమ్మాపూర్ గ్రామం నుండి పరిచయమై స్నేహితులయ్యారు. ధర్మపురిలో లొత్తునూర్ సాగర్‌రావు (నా కన్నా ఒక సంవత్సరం సీనియర్ విద్యార్థి) పోచంపాడు కెనాల్ కాంట్రాక్టులు చేస్తూ వుండేవాడు. వారికి కూడా పత్రికలు ఇస్తుండేవాడిని. భీమనాతి ప్రభాకర్ తండ్రి భీమనాతి గంగారం గారిది లొత్తునూరే. ఎమర్జెన్సీ తర్వాత రైతు కూలీ సంఘాల ఉద్యమంలో లొత్తునూర్‌లో పోశెట్టి అనే ఆయన చనిపోయాడు. దానికి కారకుడు లొత్తునూర్ సాగర్‌రావు అని కరపత్రాలు వేసారు. పరమ భీకరంగా, భయంకరంగా దొరలను చిత్రిస్తూ ప్రచారం చేస్తుంటే నాకు చిత్రమనిపించేది. ఆరు నెలల దాకా ఒక్కొక్కసారి, ఏడాది దాకా నెలకు నాలుగు రూపాయలు డైలీ పేపర్ బిల్లు కూడా సక్కగా ఇవ్వలేని వాళ్లు, పైసల్లేక ధాన్యం తీసుకుపొమ్మంటే ధాన్యం తెచ్చుకున్న వాణ్ణి వీళ్లా భయంకరమైన దొరలు అని అనుకునే వాణ్ణి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# పోరాటాల ద్వారానే పేదల భూములు దక్కుతాయి

## అభివృద్ధి పేరుతో జన్నారం పేద రైతుల భూములు తీసుకోవద్దు

### సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం

### ఏన్కూర్ రెవెన్యూ అధికారులకు రైతుల వినతి



జన్నారం, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) :ఏన్కూర్ మండలం జన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో అనేక సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద రైతులు సాగు చేసుకుంటున్న భూములను అభివృద్ధి పేరుతో, పంచ రాయి భూముల పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామ రైతులు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాలతో కలిసి తాసిల్దార్ కార్యాలయంకు చేరుకొని ఏన్కూర్ ఇన్చార్జి తాసిల్దార్ నరేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులకు తెలియకుండా సర్వేల పేరుతో రెవెన్యూ అధికారులు సాగు భూముల మీదకు రావడం వలన రైతులు గందరగోళం పెడుతున్నారని, తమ జీవనాధారం అయిన భూములను స్వాధీనం చేసుకుంటుందని తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పది, ఇరవై కుంటలు, ఎకరం, అర ఎకరం ఉన్న నిరుపేదల భూములను అభివృద్ధి పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేద రైతుల పొట్టలు కొట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, అధికారులు జన్నారం పంచ రాయి భూముల జోలికి వస్తే పోరాటం తప్పదని హెచ్చరించారు. అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ నరేష్ మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులకు తెలియకుండా భూములను సర్వే చేయమని, వినతి పత్రంలో రైతులు పేర్కొన్న డిమాండ్లను జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్నారం గ్రామం సర్పంచ్ ధరావత్ పద్మ, ఉప సర్పంచ్ అడపా రామారావు, గార్లఒడ్డు సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, సొసైటీ డైరెక్టర్ పి. నరసింహారావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భానోత్ బాలాజీ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఐ(ఎం) ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, అరికాయలపాడు ఉప సర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు, రేగళ్ళ నాగయ్య, స్వర్ణ కృష్ణయ్య, గుడిమెట్ల మోహన్ రావు, రాయల నరసింహారావు, కొమ్మూరి వెంకటేశ్వర్లు, ప్రసాద్, లక్ష్మయ్య, నరసింహారావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ, పల్లె ప్రగతి వరిధాన్యం కొనుగోలుపై పునఃసమీక్ష

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : రాష్ట్ర ముఖ్యమంత్రితో ఈ నెల 18 న ప్రగతిభవన్ లో జిల్లా కలెక్టర్లతో సమావేశం సందర్భంగా జిల్లాలో చేపట్టిన పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి మరియు వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత అధికారులతో ప్రీ - రివ్యూ సమావేశం నిర్వహించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి వరిధాన్యం కొనుగోలు తదితర అంశాలపై ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు, భవనాల అనుమతుల విధానాన్ని సులభతరం చేసేందుకు టీయస్ బీపాస్ ను జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని, మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీలలో చెత్త సేకరణకు కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా ప్రతి రోజు చెత్త సేకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు పట్టణాలలో పబ్లిక్ టాయిలెట్ ల నిర్మాణం వంద శాంతం పూర్తి అయినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో 80 శాంతం, గ్రామ పంచాయతీలలో 100 శాంతం టాక్స్ కలెక్షన్ చేయడం జరిగిందని తెలియజేసినారు.నిరుపయోగంగా ఉన్న బోర్లను మూసివేయడం జరిగిందని, హరితహారం నర్సరీలను పక్కడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, హరితహారం ఖర్చుల కొరకు గ్రీన్ బడ్జెట్ నిధుల నుండి 11 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. సమీకృత వెజ్ మరియు నాన్ - వెజ్ మార్కెట్ ల నిర్మాణం పనులు వేగవంతం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు కొరకు ఇప్పటి వరకు 80 కేంద్రాలు ప్రారంభించడమైనదాని తెలిపారు. ప్రస్తుతం 13 కేంద్రాల నుండి 84 రైతుల ద్వారా 4,222 క్వింటల్ల వరి ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, ఫీజికల్ హెల్త్ ఇఇ ప్రభాకర్ రెడ్డి, డీపీవో మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20 న ఖమ్మంలో జరిగే టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్టుల మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ



వైరా, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈ నెల 20న ఖమ్మంలో జరిగే టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ నారాయణ పిలుపు నిచ్చారు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో జరిగిన టి యు డబ్ల్యూ జె ఐజేయూ సమావేశంలో ఈ సందర్భంగా రామ్ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టి యు డబ్ల్యూ జె ఐజేయూ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టాలని కోరారు జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాటి పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు నేటికీ పనిచేయటం లేదని అన్నారు జాతీయ స్థాయిలో టీయూడబ్ల్యూజేఐజేయూ యూనియన్ గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు జిల్లా మహాసభలకు రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్కుమార్ జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు టి యు డబ్ల్యూ జె ఐజేయూ జాతీయ కార్యదర్శి ఈ శ్రీనివాసరెడ్డి రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర జిల్లా నాయకులు నర్వ నేనే వెంకట్రావు శ్రీనివాసరెడ్డి వనం వెంకటేశ్వర్లు ఏనుగు వెంకటేశ్వరరావు సీ వీ ఆర్ శ్రీనివాసరావు ప్రసేన్ మురారి శ్రీనివాసరావు వైరా నియోజకవర్గ నాయకులు ఏపూరి రాజారావు ఎక్కిరాల శ్రీనివాసరావు గద్వాల రవీందర్ దాసరి శ్రీనివాసరావు మోటపోతుల బాబురావు సూత కాని శ్రీకాంత్ పులి కృష్ణ అర్జున్ అతావుల్లా ప్రశాంత్ అశోక్ మావిళ్లపల్లి విజయ్ మచ్చ. యోగానందరావు గో ల్లమందల బాబు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

## జె వి ఆర్ (వెంకటరామయ్య) సొసైటీ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడోత్సవాలు జె వి ఆర్ రాములు ప్రారంభించారు



ఇబ్రహీంపట్నం మార్చి 16 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఎలిమినేడు గ్రామం లో జె వి ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్లమెంట్ ప్రధాన కార్యదర్శి జెవి రాములు క్రీడలు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జెవి రాములు మాట్లాడుతూ యువతలో ఆరోగ్యంగా ఉండటం కోసం పిట్నెస్ పెంచుకోవడం క్రీడోత్సవాలు ప్రతి ఒక క్రీడాకారుడు పాల్గొని వారి శక్తి సామర్థ్యాన్ని . క్రీడల్లో నైపుణ్యత పొంది రేపు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో గెలుపొంది గ్రామానికి క్రీడాకారులు మంచి పేరు తెచ్చిపెట్టాలని ఎండాకాలం ఉండటంతో సాయంత్రం పూట క్రీడాకారులు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్మోన్ రాజు, విక్రమ్, సన్ని, సందీప్, యాదగిరి, చైతన్య, తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# హైమాస్ట్ లైట్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు



మేడిపల్లి, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్లోని ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటుకు స్థానిక కార్పొరేటర్ బంగారు శ్రీవాణి వెంకట్ రావు శ్రీకారం చుట్టారు.డివిజన్లోని ప్రధాన కూడళ్ళలో వెలుతురు లేఖ సాయంత్రం కాగానే పలు కూడళ్లలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా సంఘ విద్రోహ కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయని పలు కాలనీల ప్రజల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ శ్రీ వాణి వెంకట్రావు సంబంధిత జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి హైమాస్ట్ లైట్లు సాంక్షన్ చేయించు ప్రస్తుతం 7 కూడళ్ళలో హైమాస్ట్ లైట్లు బిగించడానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శి సంకూరీ కుమారస్వామి, బొడ్డుపల్లి దానయ్య, వాకా నరసింహ రావు, నాసు సతీష్, వెంకటేష్, పాల్గొన్నారు.

## కార్పొరేషన్లో మౌళిక వసతుల కల్పనకు కృషి

### మేయర్ సామల బుచ్చిరెడ్డి



మేడిపల్లి, మే 16 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మేయర్ సామల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ బుడగ జంగల కాలనీలో రూ 40 లక్షలతో డ్రైనేజి మరియు సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ లతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోదుగు మోహన్ రెడ్డి, మహ్మద్ అలీం, మోతె రాజు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్ కిట్స్ పంపిణీ



మేడిపల్లి, మే16 (ప్రజాపాలన ప్రతినిధి) :జిహెచ్ఎంసి వేసవి క్రీడ కోచింగ్ క్యాంప్ 2022 లో భాగంగా ఉప్పల్ జిహెచ్ఎంసి గ్రౌండ్ లో క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్ కిట్స్ ను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ కె వెంకట్ రెడ్డి, కోచ్ టీ బాలరాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

### టిఆర్ఎస్ యువ నాయకులు సామ ప్రభాకర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 16 మే ప్రజా పాలన : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపామని టిఆర్ఎస్ యువ నాయకులు సామ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెల్ల నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కాలే యాదయ్యను వికారాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సామ రామచంద్రా రెడ్డితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్యాయత అనురాగాలతో పలకరించి శాలువాతో సన్మానించామని పేర్కొన్నారు. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో తరలించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే పెన్నిధిగా భావించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సృష్టించుకున్నారని గుర్తు చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాభివందనాలు తెలిపారు.



## ‘పుష్ప’ సాయంతో హద్దులు దాటేయబోతున్న అందాలరాముడు



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప సినిమా బాలీవుడ్ లో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ లో పుష్ప సినిమా తో అల్లు అర్జున్ కు మంచి గుర్తింపు దక్కింది. పాన్ ఇండియా స్టార్ హీరోగా బన్నీకి మంచి మార్కులు పడ్డాయి. సుకుమార్ మరియు రష్మిక మందన్నాలు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు.పుష్ప సినిమాలో మంగళం శీను పాత్రలో కనిపించిన సునీల్ కూడా బాగా ఫేమస్ అయ్యాడు. బాలీవుడ్ లో ఆ పాత్ర గురించి.. ఆ పాత్రలో నటించిన సునీల్ గురించి జనాలు బాగా మాట్లాడుకున్నారు.దాంతో ఇప్పుడు హిందీలో సునీల్ కు అవకాశం వచ్చిందనే వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా ఒకటి రెండు సార్లు సునీల్ కు హిందీ ఆఫర్లు వచ్చాయట కాని అవి చిన్న చితకా సినిమాలు అవ్వడంతో ఆసక్తి చూపించలేదు.ఈసారి మాత్రం సునీల్ కు ఒక మంచి నిర్మాణ సంస్థ వారు తాము స్టార్ హీరోతో నిర్మించబోతున్న సినిమా కోసం ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. కమెడియన్ పాత్ర కోసం కాకుండా విలన్ పాత్ర కోసం వారు సునీల్ సంప్రదించారని తెలుస్తోంది. బాలీవుడ్ లో మన స్టార్ లు ఈమద్య నటించడం చాలా కామన్ అయ్యింది. ఇప్పుడు సునీల్ కూడా ఎంట్రీకి సిద్దం అయ్యాడు.సునీల్ తెలుగు లో ఎంట్రీ ఇచ్చి రెండు దశాబ్దాలకు పైగానే అయ్యింది. ఈ రెండు దశాబ్దాల కాలంలో సునీల్ మొదటగా కమెడియన్ గా సినిమాలు చేశాడు. ఆ తర్వాత అందాల రాముడు సినిమా తో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. హీరోగా అయిదు ఆరు సంవత్సరాల పాటు బిజీగా సినిమాలు చేశాడు. కాని కాలం కలిసి రాక పోవడంతో సునీల్ వరుసగా ఫ్లాప్ లు చవిచూడాల్సి వచ్చింది.ఇప్పుడు ఆయన మళ్లీ కమెడియన్ గా సినిమాలు చేస్తూనే అప్పుడప్పుడు సెకండ్ హీరోగా లేదా మెయిన్ హీరోగా సినిమాలు చేస్తున్నాడు. ఈ సమయంలోనే పుష్ప కారణంగా బాలీవుడ్ లో మంచి గుర్తింపు రావడం.. తద్వారా బాలీవుడ్ నుండి పిలుపు రావడంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ లో సునీల్ ఇప్పటికే చేయాల్సిందని... ఇప్పటికైనా సునీల్ కు బాలీవుడ్ ఛాన్స్ రావడం ఆనందం

## మళ్లీ వచ్చేస్తున్న శంకరాభరణం మేకర్స్

తెలుగులో క్లాసికల్ మూవీగా నిలిచిన చిత్రం ‘శంకరా భరణం’. శాస్త్రీయ సంగీతానికి మానవతా విలువలకు పెద్ద పీట వేస్తూ కళాతపస్వీ కె. విశ్వనాథ్ తెరకెక్కించిన అద్భుతం ఈ చిత్రం. ఈ మూవీతో పాటు ఎన్నో అత్యుత్తమ చిత్రాలని అందించి తెలుగు చిత్ర సీమలో తమకంటూ ప్రత్యేకతని చాటుకున్నారు సూర్యోదయ మూవీ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు. ఆయన తరువాత ఈ సంస్థని మళ్లీ వారి వారసులు పునరుద్ధరించలేదు. కానీ ఆ తరువాతి తరం మళ్లీ సినిమాల నిర్మాణం చేపట్టింది.శ్రీజ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై ఏడిద శ్రీరామ్ సమర్పణలో ఏడిద శ్రీరామ్ కూతురు ఏడిద శ్రీజ నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఆమె నిర్మిస్తున్న తాజా చిత్రం ‘ఫస్ట్ డే ఫస్ట్ షో’.ఈ చిత్రానికి ‘జాతిరత్నాలు’ ఫేమ్ అనుదీప్ కె.వి స్టోరీ స్క్రీన్ ప్లే డైలాగ్స్ అందిస్తున్నారు. వంశీధర్ గౌడ్ లక్ష్మీ నారాయణ .పి ఈ సినిమా ద్వారా దర్శకులుగా పరిచయం కాబోతున్నారు. ఫ్యాన్స్ ఫస్ట్ డే ఫస్ట్ షో సినిమా చూడాలని టికెట్ ల కోసం ఎదురుచూస్తుంటారు.ఇదే కథని ఎంటర్ టైన్ మెంట్ ని జోడించి వంశీధర్ గౌడ్ లక్ష్మీ నారాయణ .పి తెరకెక్కించబోతున్నారు. విభిన్నమైన కథ కథనాలతో ఆద్యంతం వినోదభరితంగా తెరకెక్కనున్న ఈ మూవీలోశ్రీకాంత్ రెడ్డి సంచిత బసు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.‘జాతిరత్నాలు’ చిత్రాన్ని ఫన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించి బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకున్న అనుదీప్ కె.వి ఈ చిత్రానికి కథ స్క్రీన్ ప్లే డైలాగ్స్ అందిస్తుండటంతో ఈ చిత్రంపై సహజంగానే అంచనాలు మొదలయ్యాయి.కొత్త కథతో అభిమానులని విశేషంగా ఆకట్టుకునే కథనంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం రధన్ స్క్రీన్ ప్లే అనుదీప్ కల్యాన్ వంశీధర్ గౌడ్ డైలాగ్స్ అనుదీప్ కె.వి ఫొటోగ్రఫీ ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్ మాధవ్ ఆర్ట్ సీహెచ్ శంకర్ పాటలు రామజోగయ్యశాస్త్రి వంశీధర్ గౌడ్ వాసు.

## ఇంకా ఎన్నాళ్లు ఈ ఎదురు చూపులు వంశీ గారు..!




క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ సాలిడ్ సక్సెస్ ను దక్కించుకుని చాలా సంవత్సరాలు అయ్యింది. ఆయన మళ్లీ మునుపటి ఫామ్ కు వస్తాడు.. ఆయన నుండి అద్భుతమైన కళాఖండాలు చూస్తామని ఆయన అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కళాఖండాలు ఏమో కాని కనీసం సాధారణ సినిమాలు కూడా ఆయన నుండి రావడం లేదు అంటూ సాధారణ సినీ ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కృష్ణవంశీ గత చిత్రం విడుదల అయ్యి ఏళ్లకు ఏళు అవుతుంది. ఇప్పటి వరకు తదుపరి సినిమాను విడుదల చేయలేదు. క్రియేటివ్ డైరెక్టర్ కాస్త మొదటి సారి రీమేక్ సినిమాకు సిద్దం అయ్యాడు. సరే తనేదైనా కొత్తగా ట్రై చేస్తాడేమో అంటూ ఆ రీమేక్ కోసం కూడా అభిమానులు మరియు సినీ ప్రేమికులు దాదాపు నాలుగు ఏళుగా ఎదురు చూస్తానే ఉన్నారు.రాజమౌళి సినిమా కోసం ఎదురు చూసినట్లుగా కృష్ణవంశీ రంగమార్తాండ సినిమా కోసం వెయిట్ చేయాల్సి వస్తుంది. సరే రెండేళ్ల పాటు కరోనా వల్ల సినిమా ముందుకు సాగలేదు. మరి ఇప్పటికైనా సినిమా ను విడుదల చేయాలి కదా.. ఆ మద్య షూటింగ్ కు గుమ్మడి కాయ కొట్టినట్లుగా స్వయంగా సోషల్ మీడియా ద్వారా యూనిట్ సభ్యులు చెప్పుకొచ్చారు. కాని మళ్లీ షూటింగ్ చేసినట్లుగా వార్తలు వచ్చాయి.షూటింగ్ ముగిసింది అన్న తర్వాత మళ్లీ షూటింగ్ చేశారు అంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. సరే సినిమా గురించి కొన్ని పుకార్లు వచ్చినా... నెగిటివ్ వార్తలు వచ్చినా కూడా ఒక వర్గం వారు కృష్ణవంశీని అమితంగా ఇష్టపడుతారు. అందుకే వారు రంగమార్తాండ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. అది కాకుండా రంగ మార్తాండ ఒక విభిన్నమైన సినిమా గా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతుంది. మరాఠి మూవీ నటసామ్రాట్ కు రీమేక్ అన్నట్లుగా రంగ మార్తాండ రూపొందింది. ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమా లో బ్రహ్మానందం.. రాహుల్ సిప్లిగంజ్.. శివాత్మిక.. అనసూయ ఇంకా పలువురు నటీ నటులు ఈ సినిమాలో కనిపించబోతున్నారు. దాంతో సినిమా పై జనాల్లో ఆసక్తి పెరిగింది.సినిమా గురించి ఎక్కువ వార్తలు రావడంతో అంచనాలు పెరిగాయి. కాని సినిమా మరీ ఆలస్యం అవుతుండటంతో ప్రేక్షకులు అసంతృప్తితో ఉన్నారు. నాలుగేళ్లుగా సినిమా కోసం వెయిట్ చేస్తున్నాం. ఇంకా ఎప్పటికి సినిమాను విడుదల చేస్తారు అనే విషయంలో కృష్ణవంశీ క్లారిటీ ఇవ్వాలంటూ అభిమానులు డిమాండ్ చేస్తున్నారు. ఓటీటీ నుండి ఆఫర్ వస్తుందని.. కృష్ణవంశీ ఆ విషయంలో ఆసక్తిగా లేరని థియేటర్ రిలీజ్ కోసం ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. థియేటర్ రిలీజ్ ఎప్పుడు ఉండేది మాత్రం క్లారిటీ లేదు. ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ ను ఇవ్వలేదు కనుక ఈ ఏడాది చివరి వరకు సినిమా విడుదల కోసం ఆగాల్సి రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## బెస్ట్ ఫ్రెండ్ రాగిని పెళ్లిలో రష్మిక ఇలా?



కూర్గ్ బ్యూటీ రష్మిక మందన్న ఇటీవల బెంగుళూరు ఎయిర్ పోర్టులో చిక్కిన సంగతి తెలిసిందే. బ్లాక్ కలర్ దుస్తుల్లో బ్యాగ్ తగిలించుకుని హడావుడిగా ఫ్లైట్ ఎక్కడానికి వెళ్తోన్న వైనాన్ని గమనించాం. దీంతో రష్మిక ఎక్కడికి ఇంత హడావుడిగా బయల్దేరింది? ‘యానిమల్ ‘ షూటింగ్ కోసం ఇలా హడావుడి పడుతుందా? అని సందేహాలు వ్యక్తం అయ్యాయి.అయితే ఈ టెన్షన్ అంతా స్నేహితురాలి పెళ్లి కోసమని వెలుగులోకి వచ్చింది. తాజాగా రష్మిక తన స్నేహితులందరితో కలిసి దిగిన ఓ ఫోటోని ఇన్ స్టా వేదికగా షేర్ చేసింది. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. రష్మిక తన చిన్న నాటి స్నేహితురాలి పెళ్లి కోసమే వెళ్లినట్లు రివీల్ చేసింది. అలాగే ఈ ఫోటోని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.నటిగా ఈ ప్రపంచానికి పరిచయం కాకముందు నా లైఫ్ ఇలా ఉండేదని తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాల్ని పంచుకుంది. అవేంటో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం. ఈరోజు నాకు బాగా దగ్గరైన రాగిని పెళ్లి. ఈరోజు దాటితే తర్వాత ఆమెతో ఫోటో కూడా దిగలేను. ప్రపంచం కోసం ఈరోజుని మిస్ చేసుకోవాలనుకోవడం లేదు.తెల్లవారుజామున 4 గంటలకు ఫ్లైట్ మిస్ అవ్వడం.. మరో ఫ్లైట్ కూడా నాలుగైదు సార్లు ఆలస్యం కావడం. ఇలా వరుస ఇబ్బందులతో పెళ్లికి వెళ్లగలానా? లేదా? అని సందేహం వచ్చింది. కానీ దేవుడి దయల వల్ల ఎలాగో పెళ్లి సమయానికి హాజరయ్యాను. ఈ అమ్మాయిల ఉన్న గుంపులోనే నేను పెరిగి పెద్దదాన్ని అయ్యాను. 17 ఏళ్ల వయసు నుంచి నాకు తెలుసు. ఇప్పటికి వీళ్లలో ఏ మార్పు రాలేదు. నన్ను ఎంతో సంతోషంగా చూసుకున్నారు. ఈరోజు వీళ్లందర్నీ కలవడం ఎంతో సంతోషంగా ఉంది. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాన్ని ఈ సందర్భంగా చెప్పాలనుకుంటున్నా. రష్మిక నే యువతి పరిచయం కాకముందు ఇలా ఉండేదాన్ని. ఇప్పటికీ ఆమెలో ఎలాంటి మార్పు రాలేదని” రష్మిక తెలిపింది. స్నేహితులంతా పెళ్లి సందర్భంగా అంతా అందంగా ముస్తాబైన ఫోటోల్ని రష్మిక అభిమానులకు షేర్ చేసింది. రష్మిక స్నేహానికి ఎంత విలువ ఇస్తుందన్నది అర్ధమవుతుంది. 17 ఏళ్ల వయసులో మొదలైన స్నేహాన్ని ఇప్పటికీ మర్చిపోకుండా అలాగే కంటున్యూ చేస్తుంది. అప్పటి నుంచి స్నేహితులకు టచ్ లోనే ఉంటుంది. పెళ్లిళ్లు..పెరాంటాలకు ఆహ్వానిస్తే తప్పక హాజరవుతుంది. తన స్టార్ డమ్ ని మర్చిపోయి సాధరణ అమ్మాయిలా అందరితో కలిసిపోవడం రష్మిక గొప్పతనమే అనాలి.

## అందరి దృష్టి ప్రశాంత్ నీల్ లైనప్ పైనే..!



బాహుబలి తర్వాత రాజమౌళి ఆర్ ఆర్ ఆర్ సినిమాను చేశాడు.. ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల కాకముందే రాజమౌళి తదుపరి సినిమా మహేష్ బాబుతో అంటూ క్లారిటీ వచ్చింది. మహేష్ బాబు తర్వాత సినిమా ఏంటి అనే విషయం లో రాజమౌళి నుండి ఎలాంటి క్లారిటీ లేదు. కనుక ఆయన అభిమానుల్లో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు. కాని కేజీఎఫ్ దర్శకుడి విషయంలో అభిమానులు గందరగోళంలో ఉన్నారు.కేజీఎఫ్ 2 సినిమా విడుదల కాకుండానే సలార్ సినిమాను మొదలు పెట్టిన విషయం తెల్సిందే. సలార్ సినిమా ఇప్పటికే 30 శాతం వరకు పూర్తి అయ్యిందని వార్తలు వస్తున్నాయి. సలార్ సినిమాను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేయాలనే పట్టుదలతో కనిపిస్తున్నాడు. మేకర్స్ కూడా అదే విషయాన్ని చెప్పుకొచ్చారు. ప్రశాంత్ నీల్ సలార్ తర్వాత చేయబోతున్న సినిమా ఏంటీ అనే విషయం లో ఒక క్లారిటీ రావడం లేదు.నిన్న మొన్నటి వరకు ఎన్టీర్ 31వ సినిమాను ప్రశాంత్ నీల్ తన సలార్ తర్వాత సినిమా గా చేస్తాడని అంతా భావించారు. కాని ఇప్పుడు కేజీఎఫ్ నిర్మాత ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రశాంత్ నీల్ సలార్ తర్వాత చేయబోతున్న సినిమా కేజీఎఫ్ 3 అన్నట్లుగా చెప్పుకొచ్చాడు. దాంతో ఎన్టీఆర్31 సినిమా పరిస్థితి ఏంటీ అంటూ అంతా కూడా గందరగోళంలో ఉన్నారు.కేవలం ఎన్టీఆర్ సినిమా మాత్రమే కాకుండా రామ్ చరణ్ తో కూడా ఒక సినిమాను చేసేందుకు ప్రశాంత్ నీల్ కమిట్ అయ్యాడు. అందుకు సంబంధించిన అడ్వాన్స్ ను కూడా తీసుకున్నాడు. ఇప్పుడు రామ్ చరణ్ సినిమాను పక్కకు పెట్టే ఛాన్స్ లేదు. కనుక చరణ్ తో ఎప్పుడు సినిమా తీస్తారు అంటూ ప్రశాంత్ నీల్ ను మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు.ఆ మద్య మహేష్ బాబుతో కూడా ప్రశాంత్ నీల్ సినిమా అన్నారు. తమిళ హీరోలు మరియు బాలీవుడ్ హీరోలతో కూడా ఈ యన సినిమాలు ఉంటాయనే వార్తలు వస్తున్నాయి. ఇన్ని సినిమాలు ఉన్న సమయంలో ఏ సినిమా ఎప్పుడు వస్తుంది.. ఎవరితో ప్రశాంత్ నీల్ సినిమా పట్టాలెక్కబోతుంది అనే విషయాలపై క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది.జాతీయ మీడియా నుండి గల్లీ మీడియా వరకు ప్రశాంత్ నీల్ సినిమాల లైనప్ గురించి మాట్లాడుతున్నారు. కనుక ప్రశాంత్ నీల్ ఆ విషయమై క్లారిటీ ఇవ్వాలని అంతా కోరుకుంటున్నారు. అందరు ఏమో కాని ఎన్టీఆర్ 31 ఎప్పుడు ఉంటుంది అనే విషయం లో క్లారిటీ ఇవ్వాల్సిందిగా చాలా మంది కోరుతున్నారు.

## లైఫ్ అంటే ఇట్టా ఉండాలంటున్న పూజా హెగ్డే !




విక్టరీ వెంకటేష్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోలుగా టాలెంటెడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘ఎఫ్ 3’ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి లైఫ్ అంటే ఇట్టా ఉండాలా అనే సాంగ్ ప్రోమోను విడుదల చేసారు మేకర్స్. పూజా హెగ్డే చేసిన ఈ స్పెషల్ సాంగ్ లో వెంకీ వరుణ్ పోటీ పడి మరీ స్టెప్స్ వేశారు. ఈ ప్రోమోలో పూజా గ్లామర్ హైలైట్ గా ఉంది. ఎఫ్ 3లోనే అసలు సిసలైన స్పెషల్ సాంగ్ గా ఈ సాంగ్ రాబోతుంది.ఇక ఎఫ్ 2 కి సీక్వెల్ అంటేనే ప్రేక్షకులకు భారీ అంచనాలు ఉంటాయి. అందుకే మొదటి నుండి అనిల్ రావిపూడి ఈ సినిమా పై మరింత కేర్ తీసుకుని చాలా జాగ్రత్తగా సినిమా తీశాడు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నాడు. తన ఎనర్జిటిక్ సాంగ్స్ తో సినిమా స్థాయిని పెంచుతున్నాడు దేవి. దిల్ రాజు సమర్పకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989